TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితి" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 157 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ . ఆదివారం 03 మే 2026 వెల 4:00

రాష్ట్రంలో నూతన పారిశ్రామిక వాడలు, హైస్పీడ్ రైల్ కారిడార్లు, ట్రిపుల్ ఆర్ వంటి అభివృద్ధి ప్రాజెక్టులు రానున్న నేపథ్యంలో

## అవసరమైన సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలి

### ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశం



హైదరాబాద్, మే 02 (నిజాయితి): రాష్ట్రంలో నూతన పారిశ్రామిక వాడలు, హైస్పీడ్ రైల్ కారిడార్లు, ట్రిపుల్ ఆర్ వంటి అభివృద్ధి ప్రాజెక్టులు రానున్న నేపథ్యంలో డిమాండ్‌కు తగిన విద్యుత్ సరఫరాకు అవసరమైన సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు.

విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డితో పాటు ఇంధన శాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

-గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా ప్రాధాన్యక్రమంలో దరఖాస్తులు పెట్టుకున్న వారికి అనుమతులు ఇవ్వాలని అధికారులకు చెప్పారు. భారీ డేటా సెంటర్లకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

సోలార్ పవర్ పైన స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించాలని చెప్పారు. సోలార్ స్టౌల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ల పక్కనే సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్నారు. -పైలట్ ప్రాజెక్ట్ కింద భూమి అందుబాటులో ఉన్న చోట ఉమ్మడి జిల్లాలో రెండు సబ్ స్టేషన్ల పక్కన ప్రయోగాత్మకంగా సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పాలని సూచించారు.

పైలట్ ప్రాజెక్ట్ కింద చేపట్టే 18 సోలార్ పవర్ ప్లాంట్లు (హైదరాబాద్ మినహా ఉమ్మడి తొమ్మిది జిల్లాల్లో జిల్లాకు రెండు చొప్పున) నిర్మాణానికి నోడల్ అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

విద్యుత్ శాఖలో సరఫరా లోపాలు, మెరుగైన విద్యుత్ సరఫరాకు ఏఐ సాంకేతికతను వినియోగించుకోవాలని చెప్పారు. తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (=ప్ష్ట్రఙ ఙఱంఎశీఎ) లో చేరికపై ఉద్యోగులు, సిబ్బందికి ఉన్న అపోహలు తొలగించాలని అధికారులను ఆదేశించారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ పరీక్షల ఫీజు చెల్లించండి





నాగర్‌కర్నూల్, మే 02 (నిజాయితి): అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సార్వత్రిక విశ్వవిద్యాలయం కి సంబంధించి డిగ్రీ 2, 4, 6 సెమిస్టర్ పరీక్షలకు సంబంధించిన ఫీజు నోటిఫికేషన్ విడుదలైందని పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మే 19 వరకు పరీక్ష ఫీజు చెల్లించాలని ప్రిన్సిపాల్ మదన్ మోహన్ అంబేద్కర్ సార్వత్రిక అధ్యయన కేంద్రం సమన్వయకర్త అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం 6వ సెమిస్టర్ పరీక్షలు జూన్ 14 నుంచి 19 వరకు, 4వ సెమిస్టర్ పరీక్షలు జూన్ 21 నుంచి 28 వరకు, 2వ సెమిస్టర్ పరీక్షలు జూన్ 30 నుంచి జూలై 6 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ విద్యార్థులు ఆలస్యం చేయకుండా వెంటనే పరీక్ష ఫీజు చెల్లించి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. మరింత సమాచారం కోసం నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

## మెడికల్ సీట్ల పేరుతో మోసగిస్తారు.. జాగ్రత్త అంటున్న సీపీ సజ్జనార్



హైదరాబాద్, మే 02 (నిజాయితి): మే 3వ తేదీన నీట్ యూజీ పరీక్ష జరగనున్న నేపథ్యంలో హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు ముఖ్య హెచ్చరిక జారీ చేశారు. నీట్ పరీక్ష తర్వాత మెడికల్ సీట్లు ఇస్తామని చెప్పి మోసం చేసే ముఠాల నుంచి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీట్ యూజీ పరీక్ష నేపథ్యంలో ఆయన చేసిన ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు.

### మెడిసిన్ సీట్ల పేరుతో మోసాలు.. సీపీ సజ్జనార్ అలెర్ట్

చాలామంది మెడిసిన్ చేయాలన్న ఆలోచనతో నీట్ పరీక్ష రాస్తారని, అయితే నీట్ లో తక్కువ మార్కులు వస్తే, మేనేజ్మెంట్ కోటాలో తక్కువ ధరకు సీట్లు ఇస్తామని మోసగాళ్లు మాయ చేస్తారని ఆయన పేర్కొన్నారు. పిల్లలను మెడిసిన్ చేయించాలన్న ఆలోచన ఉన్న తల్లిదండ్రులను టార్గెట్ చేసుకొని లక్షల కోట్ల రూపాయల మోసం జరుగుతోందని, విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

### ఆ దేశాల్లో ఎంబీబీఎస్ పై జాగ్రత్త

వైద్య వృత్తిపై ఉన్న గౌరవాన్ని ఆసరాగా చేసుకుని దళారులు, తల్లిదండ్రులను ఏమారుస్తూ లక్షల రూపాయలు కాజేస్తున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. చైనా, కిర్గిజ్‌స్థాన్, కజక్‌స్థాన్, జార్జియా, ఆర్మేనియా, కరీబియన్ వంటి దేశాల్లో తక్కువ ఖర్చుతో వీదీదూ చదవవచ్చు అని ఆశ చూపి మోసం చేస్తున్నారన్నారు.

### తల్లిదండ్రులకు సజ్జనార్ హెచ్చరిక

మీరు ఏ యూనివర్సిటీలో చదవాలనుకున్నా ముందు నేషనల్ మెడికల్ కమిషన్ (చీవీజ) గుర్తింపు ఉందా లేదా అని అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవాలని సూచించారు. సీట్ల పేరుతో డబ్బు అడిగితే వెంటనే డయల్ 100కు ఫిర్యాదు చేయాలని సిపి సజ్జనార్ తెలిపారు.నీట్ పరీక్ష తర్వాత మెడికల్ సీట్ల మోసాలు పెరిగే అవకాశం ఉందని సీపీ

## పోలీస్ స్టేషన్ పైనుంచి దూకి మహిళ ఆత్మహత్యాయత్నం




నిజామాబాద్, మే 02 (నిజాయితి): నిజామాబాద్ జిల్లా బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో ఒక యువతి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ప్రేమ పేరుతో యువకుడు మోసం చేశాడని మనస్తాపానికి గురైన యువతి, న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన కొద్దిసేపటికే ఈ ఘోరానికి ఒడిగట్టింది.ఘటనకు సంబంధించిన వివరాలు:స్థలం: బాల్కొండ పోలీస్ స్టేషన్, నిజామాబాద్ జిల్లా.బాధితురాలు: బాల్కొండకు చెందిన 20 ఏళ్ల యువతి.కారణం: సాయికుమార్ అనే యువకుడు పెళ్లి చేసుకుంటానని నమ్మించి, వివాహం జరిగిందనే విషయం దాచి మోసం చేశాడు.ఆత్మహత్యాయత్నం: శనివారం తన ప్రియుడిపై ఫిర్యాదు చేసిన కొద్దిసేపటికే, పోలీస్ స్టేషన్ భవనం పైకి ఎక్కి అక్కడి నుండి కిందికి దూకేసింది.ప్రస్తుత పరిస్థితి: ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన యువతిని వెంటనే నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసుల చర్య: ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.నిందితుడు సాయికుమార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## మంటలై మండుతున్న వంట నూనె ధరలు !




హైదరాబాద్, మే 02 (నిజాయితి): వంట నూనె ధరలు భారీగా పెరుగుతున్నాయి. సామాన్యులకు భారంగా మారుతున్నాయి. ఒక వైపు పెరుగుతున్న వంట గ్యాస్ ధరలు.. మరో వైపు నిత్యవసరాలకు తోడుగా కూరగాయల ధరలు ఒక్క సారిగా పెరిగాయి. ఈ సమయంలోనే పెరుగుతున్న వంట నూనె ధరలు సామాన్యులకు సమస్య గా మారింది. కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. నిఘా పూర్తి స్థాయిలో లేకపోవటం వినియోగదారులకు భారాన్ని పెంచుతోంది. నెల రోజుల కాలంలో పెరిగిన ధరలు మోయలేని భారంగా మారుతున్నాయి.

వంట నూనె ధరలు పెరిగిపోతున్నాయి. ఒకే సారి లీటర్‌పై రూ. 30 వరకు పెరిగాయి. నెల రోజుల్లోనే కిలో నూనె ధర ఏకంగా 22 శాతం పెరిగింది. పలు జిల్లాల్లో ప్రస్తుతం ఉన్న వంట నూనెల ధరలు పరిశీలిస్తే సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ. 180 నుంచి రూ. 200, పామాయిల్ రూ. 120 నుంచి రూ. 145, వేరు శనగ నూనె రూ. 15 నుంచి రూ.20 కు చేరింది. 5 కిలోల డబ్బా రూ.1000 నుంచి రూ. 1150లకు, 15 కిలోల టిన్ను ('హోల్‌సేల్) రూ. 2300 నుంచి రూ. 2400 వరకు పెరిగింది. అదే విధంగా రైస్ బ్రౌన్ నూనె ధర లీటర్ రూ. 150 నుంచి రూ. 165లకు పెరిగింది. వనస్పతి అయిల్ లీటరు రూ. 130 నుంచి రూ. 160, సోయాబీన్స్ ఆయిల్ రూ. 150 నుంచి రూ. 170కి చేరింది. ఆవ నూనే రూ .130 నుంచి రూ. 160కి చేరింది. వంట నూనేల ధరలు ఇలా పెరగటం సామాన్యులకు భారంగా భారింది. ఇప్పటికే పెరిగిన వంట గ్యాస్ ధరలు... రోజు రోజుకీ పెరుగుతున్న కూరగాయల ధరలతో వంట నూనెల ధరలు పెరగటం మరింత సమస్యగా మారుతోంది.

### వ్యాపారుల పై కొరవడిన నిఘా

కాగా, పలువురు ధరల కారణంగా సన్ ఫ్లవర్ వినియోగం తగ్గించి రైస్‌బ్రాన్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్ వైపు మళ్లుతున్నారు. ఇవి సన్‌ఫ్లవర్ ఆయిల్ కన్నా రూ. 10 నుండి రూ 20 వరకు తక్కువ ధరకే అందుబాటులో ఉంటున్నాయి. మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా రిఫైన్డ్, సన్‌ఫ్లవర్ ఆయిల్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో నూనెల ధరలు పెరిగాయని హోల్‌సేల్ వ్యాపారులు చెబుతున్నారు. మనకు అవసరమైన సన్‌ఫ్లవర్ ఆయిల్ ఎక్కువ భాగం ఉక్రెయిన్, రష్యాల నుంచి దిగుమతి అవుతుంది. యుద్ధం సద్దుమణిగి సరఫరా వ్యవస్థలు సాధారణ స్థితికి వస్తే తప్ప నూనెల ధరల మంటలు తగ్గే అవకాశం లేదని వ్యాపారులు చెబుతున్నారు. ఇదే అదును గా భావిస్తున్న కొందరు వంట నూనెకు అసలు అమ్మకం ధర కంపెనీ బ్రాండెడ్‌ను బట్టి రూ. 750 నుంచి రూ.960 వరకు ఉండగా ఎమ్మార్పీని మాత్రం అధికంగా రూ. .1118లుగా ముద్రించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకు వెళ్లే తెలుగు దినపత్రికతో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను వివరాలకు సంప్రదించండి

9441946907

TGTEL/25/A3750
... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక


# ఇందిరమ్మ క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ

## నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి, మహిళల ఆర్థిక అభ్యున్నతికి ఇందిరా మహిళా శక్తి,

## నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నాగర్‌కర్నూల్, మే 02 (నిజాయితి) :**
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా శక్తి ఇందిరమ్మ క్యాంటీన్‌ను శనివారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మికంగా పరిశీలించారు. ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని క్యాంటీన్ పనితీరును ఆయన ప్రత్యక్షంగా సమీక్షించారు. సందర్శన సందర్భంగా క్యాంటీన్‌లో వంటకాలు తయారు చేసే విధానం, పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార పదార్థాల నాణ్యతను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడి, ప్రతిరోజూ భోజనం సమయానికి అందుతున్నదా, సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబనతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని, వివిధ రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని కూడా ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.
అదేవిధంగా కలెక్టరేట్‌కు వివిధ పనుల కోసం వచ్చే ప్రజలతో మాట్లాడి, భోజనం రుచి, నాణ్యతపై వారి అభిప్రాయాలను సేకరించారు. ఆహారం రుచికరంగా, నాణ్యతతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఆహారంలో పరిశుభ్రత అత్యంత ముఖ్యమని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలో రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. క్యాంటీన్ నిర్వహణలో పారదర్శకత పాటించడంతో పాటు, వంటగది నుండి పంపిణీ వరకు ప్రతి దశలో శుభ్రతను కచ్చితంగా అమలు చేయాలని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# నారాయణ పేటలో డ్రగ్ అవేర్‌నెస్ ర్యాలీ




**నారాయణపేట, మే 02 (నిజాయితి):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, నారాయణపేట జిల్లాలో నేడు డ్రగ్ అవేర్‌నెస్ ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆర్‌డీఓ కార్యాలయం నుండి సావర్కర్ చౌరస్తా వరకు నిర్వహించబడింది. ఈ ర్యాలీలో జిల్లా సంక్షేమ అధికారి L. రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ యువత, విద్యార్థులు మరియు సాధారణ ప్రజల్లో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. »»Say No to Drugs»» అనే సందేశంతో పాల్గొన్నవారు ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ ప్రజలను చైతన్యపరిచారు.
ఈ కార్యక్రమంలో గౌరవనీయ జిల్లా సంక్షేమ అధికారి (DWO) L.రాజేందర్ గౌడ్ , క్షేత్రస్థాయి అధికారి సాయి, డీడబ్ల్యుఓ విభాగంలోని అన్ని విభాగాల సిబ్బంది, వైద్య శాఖకు చెందిన ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.
మాదకద్రవ్యాల నివారణ, ముందస్తు గుర్తింపు మరియు కౌన్సెలింగ్ సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో డ్రగ్ వ్యసనంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

# మే 5న ఉద్యోగ జేఏసీ తలపెట్టిన నిరాహార దీక్ష విజయవంతం చేయండి

ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ

**నాగర్‌కర్నూల్, మే 02 (నిజాయితి):**
జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ బావండ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయం ప్రాంగణంలో రాష్ట్ర టీజీఈజెఎసి మే 5వ తేదీన ఉద్యోగులకు సంబంధించి 64 డిమాండ్ల సాధన కోసం నిర్వహించ తలపెట్టిన నిరాహార దీక్షకు నాగర్‌కర్నూల్ జిల్లా సన్నాహక సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యలు నెరవేరేవరకు ఉద్యమం కొనసాగుతుందని జేఏసీ సభ్యులు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు, ఒకరోజు నిరాహాం దీక్ష నోటీసు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీ జెఎసి అడిషనల్ సెక్రెటరీ జనరల్ సత్యనారాయణ రెడ్డి, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎండి షర్ఫుద్దీన్, కో చైర్మన్లు కే శ్రీధర్ రావు, సిహెచ్ వెంకటప్ప, భగవేనీ నరసింహ, లక్ష్మి నరసింహారావు,వివిధ సంఘాల సభ్యులు లక్ష్మినారాయణ, గోదా రాజు,రవీందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, యూనస్, మలిపెద్ది సురేష్ కుమార్,జీ.కే. వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# కాలానుగుణంగా వ్యాధులపై పరివేక్షించాలి

## జిల్లాలోని ల్యాబ్ టెక్నీషియన్ల సమీక్ష సమావేశం

**నాగర్‌కర్నూల్, మే 02 (నిజాయితి):**
నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్ల సమీక్ష సమావేశాన్ని శనివారం నాడు పాత కలెక్టరేట్ ఆరోగ్య భవనంలో జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో సమీక్షా నిర్వహించారు.ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ కాలానుగుణంగా వ్యాధులపై పర్యవేక్షించాలని ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతిరోజు వస్తున్న ఔట్ పేషెంట్ జ్వరపిడిత రోగులలకు రక్త పూతల సేకరణ చేయాలని ఆదేశించారు. వైద్యులు సూచించిన ల్యాబ్ పరీక్షలకు రక్తం సేకరించి అవసరమైన పరీక్షలకు తెలంగాణ డయాగ్నస్టిక్ ల్యాబ్ కు పంపాలని సూచించారు.రోగుల పట్ల సత్ ప్రవర్తన కలిగి ఉండాలని,వారికి అవసరమైన ల్యాబ్ పరీక్షలు చేసి రిపోర్ట్ అందజేయాలని సూచించారు.ప్రతి ఒక్కరి వివరాలు రికార్డులు నమోదు చేసి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మలేరియా ల్యాబ్ జిల్లా ఇన్చార్జ్ పి.కళ్యాణ్ కృష్ణారావు,ఆరోగ్య విస్తీర్ణ అధికారి టి.పర్వతాలు, జిల్లాలో ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.



# రాత్రి 11 గంటలకు గర్భిణీ స్త్రీ కి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్ వాజీద్

**నాగర్‌కర్నూల్, మే 02 (నిజాయితి):**
డెలివరీ కోసం వెళ్లిన గర్భిణీకి రక్తదానం చేసి ప్రాణాలకు ఊపిరి పోశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. వివరాలోకి వెళితే నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన మానస డెలివరీ కోసం శ్రీ వీణా హాస్పటల్ లో వెళ్లగా డేలీవరి చేయాలంటే వెంటనే అరుదుగా దొరికే బి. నెగటివ్ బ్లడ్ కావాలని డాక్టర్స్ నిర్ధాంచడంతో బ్లడ్ బ్యాంకు లో ఎక్కడ లేకపోవడంతో డెలివరీ ఆపద సమయాన యువకులు గోపాల్ పేట మండలం యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ వాజీద్ కి సమాచారం ఇవ్వడంతో వెంటనే మానవత్వంతో స్పందించి రక్తదానం చేసి తల్లి బిడ్డల ప్రాణాల్ని కాపాడటం జరిగింది.



మానవత్వంతో స్పందించి ఆరుదగుగా దొరికే బి నెగటివ్ 32 వ సారి రక్తదానం చేసిన వాజీద్ కు యువశక్తి ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధు అలాగే కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఫౌండర్ కాగితాల మధు మాట్లాడుతూ ఆరోగ్యావంతమైన యువతీ,యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని తెలిపారు.కార్యక్రమం లో యువశక్తి ఫౌండేషన్ గోపాలపేట మండలం అధ్యక్షులు

# మేడే

## కార్మిక పోరాటాలకు స్ఫూర్తి

## రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్

## సిపిఐ తెల్కపల్లి మండల కార్యదర్శి వేనెపల్లి రవీందర్



**తెల్కపల్లి, మే 02 (నిజాయితి) :**
తెల్కపల్లి మండలం గౌరెడ్డిపల్లి గ్రామంలో సిపిఐ తెల్కపల్లి మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా మేడే జెండా పతాకాన్ని ఆవిష్కరించిన సూర్య శంకర్‌గౌడ్ అనంతరం సిపిఐ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులకు మరియు టెన్త్ క్లాస్ ఫస్ట్ సెకండ్ మార్కులు సాధించిన విద్యార్థులకు శాల్వలతో సత్కారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1886 మే1 నాడు కార్మికుల పని గంటల తగ్గింపు పోరాటంలో అమెరికా చికాగో నగరంలో పోలీసులకు లాఠీలకు తూటలకు కార్మికుల బలైపోయారని వాపోయారు, 141వ మేడే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్‌లు తీసుకు రావడం జరిగిందని, తక్షణమే 29 చట్టాలను కొనసాగించాలని కార్మికులు, కర్షకులు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రెండు కోట్ల ఉద్యోగాలు సంవత్సరానికి భర్తీ చేయాలని ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ శాతం పెంచాలని కార్మికులకు భరోసా ఇవ్వాలని మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అడుగులు వేయాలని కోరారు. లేనియెడల కేంద్ర ప్రభుత్వంపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్య క్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి నరేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ శిరీష ఈశ్వర్ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, తపాలా కార్మిక నాయకులు జి.శంకర్, సీనియర్ నాయకులు దస్తగిరి, వి.నరేందర్ రెడ్డి, కళాకారుడు మల్లేష్, కర్ణాకర్, లక్ష్మణ్ గ్రామ పంచాయతీ కార్మికులు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులను సత్కరించిన అదనపు కలెక్టర్

**నాగర్‌కర్నూల్, మే 02 (నిజాయితి):**
శనివారం కలెక్టరేటులో నిర్వహించిన 10వ తరగతి విజేతల అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ దేవసహాయం ఘనంగా సత్కరించారు. జిల్లా ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల వసతి గృహాల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తు 10వ తరగతి వార్షిక పరీక్షల్లో జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులైన భార్త దిలీప్ 571 మార్కులు (బిజినపల్లి బాలుర వసతి గృహం). నికిల్ గౌడ్ 569 మార్కులు (కొల్లాపూర్ బా బాలుర వసతి గృహం) A.సింధూజ 569 మార్కులు(అచ్చంపేట బాలికల వసతి గృహం), మరియు వర్షితశ్రీ 567 మార్కులు (కొల్లాపూర్ బాలికల వసతి గృహం) లను ఆయన సన్మానించి, వసతి గృహాల్లో ఉంటూ అత్యుత్తమ మార్కులు సాధించి వసతి గృహల కీర్తిని పెంచారని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి పేదరికం అడ్డు రాదని ఈ విజయం ద్వారా భవిష్యత్ విద్యార్థులకు స్ఫూర్తిని రగిలించారని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పాండు నాయక్, సీనియర్ అసిస్టెంట్ కవిత, ఆయా వసతి గృహాల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను

## క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నాగర్‌కర్నూల్, మే 02 (నిజాయితి) :**
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్సు డిపో వెనుక నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
పట్టణంలోని పేదలకు గృహ వసతి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం కింద నిర్మాణంలో ఉన్న యూనిట్ల పనుల స్థితిగతులను విభాగాల వారీగా కలెక్టర్ పరిశీలించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ కు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిపై హౌసింగ్ పిడి తో కలెక్టర్ ఆరా తీశారు. ఇంకా పూర్తికాని పనులపై అధికారులను ప్రశ్నిస్తూ, ఆలస్యం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉ.. ఆర్టీసీ డిపో వద్ద నిర్మితమైన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు ఇళ్లు సమయానికి అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కాంట్రాక్టర్ ఇటీవలే మరణించిన కారణంగా ముఖ్యంగా విద్యుత్, తాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతుల ఏర్పాటు పనులను ఎలా పూర్తి చేయాలి అనే అంశంపై అధికారులకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని హెచ్చరించారు. నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆరు బ్లాకుల్లో నిర్మించిన 192 ఇండ్లును అన్ని అర్హతలు గల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను సజావుగా నిర్వహించేలా కలెక్టర్ అధికారులను ఆదేశించారు
జిల్లా కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ సంగప్ప, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.



# "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా 99 రోజుల కార్యచరణ ప్రణాళికను అమలు చేయడానికి జిల్లా స్థాయిలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది

## నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్‌కర్నూల్, మే 02 (నిజాయితి):**
హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతు వారం, జనగణ, రెడ్ క్రాస్ సభ్యత్వం తదితర అంశాలపై ఆయా శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్‌లతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి. సి ఎస్ రామ కృష్ణా రావు, నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి అదనపు కలెక్టర్ దేవసాయం, సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ హాజరయ్యారు.
రాష్ట్రంలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో వాతావరణ మార్పులకు అనుగుణంగా జిల్లాలో కొనుగోలు ప్రక్రియలు చేపట్టాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ప్రతి రైతు నుండి ధాన్యం, మొక్కజొన్నను నిర్బంధంగా కొనుగోలు చేయాలని, ఎక్కడా ఆలస్యం జరగకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రులు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన బరువు కొలత పరికరాలు, గోదాములు, తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా 99 రోజుల కార్యచరణ ప్రణాళికను అమలు చేయడానికి జిల్లా స్థాయిలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. ముఖ్యంగా రైతు సంక్షేమం, వ్యవసాయం, రెవిన్యూ, విద్యుత్ మరియు ఇరిగేషన్ విభాగాల పనితీరును మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి జిల్లా యంత్రాంగం సాధించిందన్నారు.
జిల్లాలో మొక్కజొన్న వరి కొనుగోళ్లపై ఇప్పటికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలు వచ్చిన రైతుల నుండి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో స్వీయ గణనపై జిల్లా ప్రజలకు ఇదివరకే అవగాహన కల్పించేలా మీడియా సమావేశాన్ని నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసేలా చర్యలు చేపట్టామన్నారు. రైతు వారం, కార్యక్రమం ద్వారా రైతు వారం సంబంధించిన రోజువారి కార్యక్రమాలను జిల్లాలోని రైతు వేదికల్లో రైతులకు అవగాహన కల్పించి వ్యవసాయం ఆధునిక తో పాటు నేల సాంద్రత, పంటల మార్పిడి రైతుల వ్యవసాయ సాగు దిగుబడి పెంచే విధంగా రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించేలా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను ఇదివరకే సమన్వయం చేయడం జరిగిందని తెలిపారు
ఇరిగేషన్ విభాగం కాలువల శుభ్రపరిచే పనులు, మరమ్మత్తులు చేపట్టి సాగునీటి సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. నీటి పంపిణీ సమానంగా జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ 99 రోజుల కార్యచరణలో భాగంగా ప్రతి విభాగం పురోగతిని తరచూ సమీక్షించేందుకు, ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రగతి నివేదికలు సేకరించి, అవసరమైన మార్పులు తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగించేలా జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు



# ఉచిత విద్య, వైద్యం 'పాంచజన్యం'తో వస్తున్నాం : కవిత!

**హైదరాబాద్, మే 02 (నిజాయితీ) :**
సర్వోదయ తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ శక్తిగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజాక్షేత్రంలోకి వచ్చామని ఆ పార్టీ అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపడమే సర్వోదయ తెలంగాణ లక్ష్యమని, దానిని సాధించటం కోసం పాంచజన్యం అనే ఐదు అంశాలను తీసుకొని పోరాటం చేయబోతున్నాం అన్నారు.

## యుద్ధభేరియే పాంచజన్యం:

కవిత 20 ఏళ్ల పాటు సాగిన తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థగా అలాగే కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపైన తెలంగాణ రక్షణ సేన మాట్లాడుతుంది. పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. అధర్మంపై యుద్ధం చేయడానికి శ్రీకృష్ణుడు మోగించిన యుద్ధభేరియే పాంచజన్యం అని కవిత పేర్కొన్నారు. తాము కూడా అదే స్ఫూర్తితో పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్యత అంశాలను తీసుకున్నాం అన్నారు.

## మా ఫోకస్ ప్రధానంగా వాటిపైనే

ఇప్పుడు ప్రతిపక్షంగా...రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇవే అంశాలను తీర్చటంలో మా ఫోకస్ ఉంటుందని స్పష్టం చేశారు. మన రాష్ట్రంలో చాలా కుటుంబాల్లో విద్య, వైద్యం కోసమే 60 శాతం ఆదాయం ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీంతో సేవింగ్స్, ఎమర్జెన్సీ వస్తే ప్రజల దగ్గర డబ్బు ఉంటే పరిస్థితి లేదన్నారు.

## అందరికీ ఉచిత విద్య

ప్రస్తుతం ప్రభుత్వం ఉచిత విద్య అందిస్తున్నప్పటికీ 75 శాతం ప్రజలు ప్రైవేట్ లోనే చదువుతున్నారని, తాము అధికారంలోకి వస్తే ప్రైవేట్ లో చదివే వారికి కూడా వారు ఎంత వరకు చదువుతారో అంత వరకు కూడా ఉచిత విద్యను అందిస్తాం అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులందరికీ ఉచిత విద్యను అందించడమే లక్ష్యమని, అది తాము సుసాధ్యం చేసి చూపిస్తామన్నారు.

## అందరికీ ఉచిత వైద్యం, రైతులపైనా ఫోకస్

వైద్యం విషయంలో కూడా పేద మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత వైద్యాన్ని ఇవ్వడానికి తాము సంకల్పించాము అని అధికారంలోకి వస్తే చేసి చూపిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతన్న



ఆత్మగౌరవం కోసం తెలంగాణ రక్షణ సేన పనిచేస్తుందని, రైతన్నలకు మేలు చేసే విషయంలో సీరియస్ గా పని చేస్తామన్నారు.

## యువతకు ఉపాధి

రాష్ట్రంలో ఉపాధి ఒక జోక్ గా మారిందని, యువతకు ఉపాధి కల్పించడం కోసం జెన్ జి తో పాటు, 25 ఏళ్ల నుండి 45 ఏళ్ల లోపు ఉన్న వారి ఆలోచనలకు ప్రాధాన్యం ఇచ్చి రెండు లక్షల నుంచి 20 కోట్ల వరకు రుణం ఇస్తామన్నారు. యువత జాబ్ ఇచ్చేలా వారిని సిద్ధం చేస్తామన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న ఖాళీలను అన్నింటిని భర్తీ చేసి ప్రభుత్వ శాఖలను బలోపేతం చేస్తానన్నారు.

## సామాజిక న్యాయంపై కవిత

నాలుగు లక్షలు ఉద్యోగాలు ఇచ్చేలా ప్రణాళికలు మా వద్ద ఉన్నాయన్నారు. సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం అనేది మరో అంశమని పేర్కొన్న కవిత అగ్రవర్ణాల్లో పేదలు, వికలాంగులకు, మాజీ మావోయిస్టులు, మాజీ ఆర్మీ వాళ్లకు, దేశంలోని ప్రతి ఒక్కరికి ఇళ్లు కట్టించటం కూడా సామాజిక న్యాయమే అన్నారు. అమ్మలాంటి పాలన చేసినప్పుడు మాత్రమే ప్రజలకు న్యాయం సొసైటీ లో అన్ని వర్గాలకు మేలు చేయటమే సామాజిక న్యాయం అని పేర్కొన్నారు. అమ్మలాంటి పాలన చేసినప్పుడు మాత్రమే ప్రజలకు న్యాయం చేయగలుగుతాం అని స్పష్టం చేశారు. తాము ఆ దిశగానే పాలన సాగిస్తామని, అధికారంలోకి వచ్చే వస్తే చెప్పింది చేస్తామని అన్నారు.

# పొనుగంటి సాయి ప్రసాద్ రావు విగ్రహావిష్కరణ

## -మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

> "సాయి ప్రసాద్ రావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తుంటే
> ఆయన మన మధ్యే ఉన్నట్టుగా అనిపిస్తోంది.
> ఆయన ధైర్యం, నాయకత్వం, సేవా భావం గ్రామ ప్రజలకు
> ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటుంది.
> ఆయన సేవలు లక్నారం గ్రామ చరిత్రలో
> చిరస్థాయిగా నిలిచిపోతాయి"
> - మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

**తెల్కపల్లి, మే 02 (నిజాయితీ) :**
తెలకపల్లి మండల పరిధిలోని లక్నవరం గ్రామంలో కీర్తిశేషుడు పొనుగంటి సాయి ప్రసాద్ రావు విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో సాగింది.
విగ్రహ ఆవిష్కరణ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించగా, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు సాయి ప్రసాద్ రావుకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలు ఆయనతో గడిపిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, "సాయి ప్రసాద్ రావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తుంటే ఆయన మన మధ్యే ఉన్నట్టుగా అనిపిస్తోంది. ఆయన ధైర్యం, నాయకత్వం, సేవా భావం గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటుంది. ఆయన సేవలు లక్నవరం గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి" అని అన్నారు.
అలాగే, సాయి ప్రసాద్ రావు గ్రామాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడుతూ, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని సూచించారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
మాజీ సర్పంచ్ పల్లవి మాట్లాడుతూ, సాయి ప్రసాద్ రావు సేవలను స్మరించుకుంటూ భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యారు. "ఆయన గ్రామానికి చేసిన సేవలు ఎన్నటికీ మరవలేము. ఆయన ఆశయాలను కొనసాగించడం మా బాధ్యత" అని తెలిపారు. దశరథ రావు కుమారుడు వెంకటేశ్వరరావు కూడా ఆయనను స్మరించుకుని భావుకత వ్యక్తం చేశారు.
కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూల్ల సువర్ణ, బాలు ఉప సర్పంచ్ వరికుప్పల శ్రీరాములు , గ్రామ దీ=గా పార్టీ కార్యకర్తలు కొత్తగా ఎన్నికైన దీ=గా సర్పంచులు జిల్లా నాయకులు
బైకాను శ్రీనివాస్ యాదవ్, మాధవరెడ్డి, బాబురావు తదితరులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయి ప్రసాద్ రావుకు నివాళులర్పించారు.













# తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, గ్రామీణ విద్యకు నూతన దిక్సూచి

## గ్రామీణ విద్యార్థులకు పట్టణ స్థాయి విద్యా సదుపాయాలు,తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి,

## నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ డాక్టర్ ఆకునూరి మురళి,

**నాగర్‌కర్నూల్, మే 02 (నిజాయితీ):**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలో విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా నిర్మాణంలో ఉన్న తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ పనులను రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ డాక్టర్ ఆకునూరి మురళి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. పోల్కంపల్లి, వంగూరు, గ్రామాల్లో నిర్మాణం జరుగుతున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ భవిష్యత్తులో గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన, ఆధునిక విద్య అందించే కేంద్రాలుగా రూపుదిద్దుకుంటున్నాయని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ డాక్టర్ ఆకునూరి మురళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల నాణ్యత, వేగం, ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం పనులు కొనసాగుతున్నాయా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా తరగతి గదులు, లైబ్రరీ భవనాలు, సైన్స్ మరియు కంప్యూటర్ ప్రయోగశాలలు, విద్యార్థుల కోసం ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, క్రీడా మైదానాలు తదితర మౌలిక వసతుల నిర్మాణాలను సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ డాక్టర్ ఆకునూరి మురళి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా పట్టణ స్థాయి విద్యా వసతులు





కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరిస్తోందని తెలిపారు. విద్యార్థుల విద్యకు ఎటువంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక విద్యా వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యే సమయానికి విద్యార్థులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం అందుబాటులో ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ మోడల్ పబ్లిక్ స్కూల్స్‌లో విశాలమైన తరగతి గదులు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, ఆధునిక ప్రయోగశాలలు, సమృద్ధిగా పుస్తకాలతో కూడిన గ్రంథాలయాలు, విద్యార్థుల శారీరక వికాసానికి అనువైన క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ప్రభుత్వ విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, అందులో భాగంగానే నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రథమంగా నెలకొల్పుతున్న ఈ పాఠశాలల నిర్మాణ పనుల పురోగతిపై జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందన్నారు. పనులు వేగవంతంగా, నాణ్యతతో పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. పాఠశాల భవనాల నిర్మాణం వేగవంతంగా కొనసాగేందుకు అవసరమైన అన్ని వనరులను సమయానికి అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ముఖ్యంగా ఇసుక సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా జిల్లా యంత్రాంగం మైనింగ్ శాఖ అధికారులతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తోందన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి దశలో సాంకేతిక ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని వారు అధికారులకు సూచించారు. నిర్మాణ సంస్థలు నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసి విద్యార్థులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు కూడా పనుల పర్యవేక్షణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు పాఠశాలల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, నిర్మాణ పనులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు.
సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మద్యం ప్రియులకు చేదువార్త.. భారీగా పెరగనున్న లిక్కర్




**హైదరాబాద్, మే2 :** తెలంగాణలోని మందుబాబులకు నిజంగా ఇది చేదువార్తే. ఎందు కంటే రాష్ట్రంలో మద్యం ధరలు పెంచేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. గడిచిన ఏడాది కాలంగా డిస్టలరీల నుంచి వస్తు న్న ఒత్తిళ్లు, పెరుగుతున్న ఉత్పత్తి వ్యయం దృష్ట్యా ఈ నెలలోనే ధరల పెంపుపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తు త పరిస్థితులను గమనిస్తే.. ప్రీమియం బ్రాండ్ల ఫుల్ బాటిల్‌పై రూ.100 వరకు పెరిగే ఛాన్స్ ఉన్నట్లు ఎక్సైజ్ శాఖ వర్గాల సమాచారం. సాధారణంగా ప్రతి రెండేళ్లకోసారి ధరలను సవరించే ఆనవాయితీ ఉండగా.. 2023 మే నెలలో గత ప్రభుత్వం ధరలు పెంచింది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆదాయ వనరులను పెంచుకోవడంతో పాటు కంపెనీల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరగడం మద్యం తయారీపై తీవ్ర ప్రభావం చూపింది. బాటిళ్ల తయారీకి వినియోగించే గ్యాస్ ధరలు, ముడి సరుకుల రవాణా ఖర్చులు పెరగడంతో లిక్కర్ కంపెనీలు గతేడాది మే నుంచే ధరల సవరణ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి. ప్రభుత్వం అప్పట్లో ధరల పెంపును నిలిపివేసినప్పటికీ.. ఇప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో ధరల నిర్ధారణ కమిటీని రంగంలోకి దించింది. ముగ్గురు సభ్యులతో కూడిన ఈ కమిటీ వచ్చే వారం తొలిసారి సమావేశమై.. కంపెనీల ప్రతిపాదనల ను క్షుణ్ణంగా పరిశీలించనుంది.ఇదిలా ఉండగా.. ధరలు విపరీతంగా పెంచితే సామాన్యుల నుంచి వ్యతిరేకత రావడమే కాకుండా.. గ్రామాల్లో గుడుంబా తయారీ పెరిగే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. అందుకే ప్రభుత్వం మధ్యేమార్గంగా ధరలను నిర్ణయించాలని యోచిస్తోంది. ఎక్సైజ్ వర్గాల ప్రచారం ప్రకారం.. సాధారణ బ్రాండ్ల ఫుల్ బాటిల్‌పై రూ.60, ప్రీమియం బ్రాండ్లపై రూ.100, అంతకంటే పై స్థాయి బ్రాండ్లపై రూ.120 వరకు పెరిగే అవకాశం ఉంది. ఈ ధరల పెంపు ద్వారా నెలకు రూ.250 కోట్లు.. ఏడాదికి సుమారు రూ.3000 కోట్ల అదనపు ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరుతుందని అంచనా ఎక్సైజ్ అధికారులు వేస్తున్నారు. ఇదిలా ఉండగా.. తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరగడంతో మందుబాబులు చల్లదనం కోసం బీర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా మార్చి నెలలో బీర్ల విక్రయాలు గత ఏడాదితో పోలిస్తే అసాధారణ వృద్ధిని నమోదు చేశాయి. ఎక్సైజ్ శాఖ గణాంకాల ప్రకారం.. గత ఏడాది మార్చితో పోలిస్తే ఈసారి బీర్ల అమ్మకాల్లో 30 శాతం పెరుగుదల కనిపించింది. కేవలం ఒక్క నెలలోనే రికార్డు స్థాయిలో 50.78 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. మండుతున్న ఎండలు, ఐపీఎల్ సీజన్ వంటి కారణాలు ఈ స్థాయి విక్రయాలకు ప్రధాన కారణాలు అయు ఉండొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.

# తండ్రిని విమర్శించడం కవితకు తగదు



**హైదరాబాద్, మే2 :** బీఆర్ఎస్ నేతలు కావాలనే రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలకు అత్యుత్సాహం ఎక్కువైందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన వారే ఇప్పుడు ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి ఆర్థికభారం ఉన్నా ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని చెప్పుకొచ్చారు. రైతులకు ఈ ప్రభుత్వం రైతు భరోసా ఇస్తోందని.. గతంలో ఇవ్వకపోవడం కంటే ఇప్పుడు ఆలస్యంగానైనా ఇవ్వడం మంచిదే కదా అని చెప్పారు. ఎవరినీ వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టాలని ఈ ప్రభుత్వానికి లేదని చెప్పుకొచ్చారు. (శనివారం) హైదరాబాద్‌లో దానం నాగేందర్ ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.మాజీ సీఎం కేసీఆర్ ప్రజా నాయకుడు.. ఆయన ప్రజల్లో ఉంటారని.. సందర్భాన్ని బట్టి బయటకు వస్తారని చెప్పుకొచ్చారు. కవిత కలలు కనాలి కానీ కబుర్లు చెప్పొద్దని ఎద్దేవా చేశారు. సొంత తండ్రిని విమర్శించడం ఆమెకు తగదని హితవు పలికారు. తల్లిదండ్రులను గౌరవించలేని వాళ్లు ఏం మనుషులని ప్రశ్నించారు. కవిత తన ఇంటి సమస్యను బయటకు తీసుకువస్తోందని అన్నారు. ఆమె రాజకీయంగా మాట్లాడాలి కానీ సొంత తండ్రిని విమర్శించడం ఏంటి? అని మండిపడ్డారు. కేసీఆర్‌ను కవిత డీ మోరల్ చేస్తూ.. పెద్దాయనను ఇబ్బంది పెట్టడం తగదని దానం నాగేందర్ పేర్కొన్నారు.

# సైబర్ క్రైమ్ పోలీసుల భారీ ఆపరేషన్.. వందల్లో ఫేక్ ప్రొఫైల్స్ తొలగింపు




**హైదరాబాద్, మే 2:** ఆన్‌లైన్ బెట్టింగ్, నకిలీ పెట్టుబడి స్కామ్‌లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఏప్రిల్ నెలలోనే 184 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను తొలగించగా.. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో 801 ఫేక్ యాడ్స్‌ను గుర్తించారు. అమాయ కులను టార్గెట్ చేసి వారిని బెట్టింగ్, ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌ల వైపు మళ్లించే ప్రొఫైల్స్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. డీప్‌ఫేక్ వీడియోలను ఉపయోగించి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు కూడా వెలుగులోకి వచ్చాయి.ఐపీఎల్ పేరుతో అక్రమ బెట్టింగ్‌ను ప్రోత్సహించే ఈ ప్రొఫైల్స్ ద్వారా యువతను ఆకర్షించి మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిరంతర సైబర్ పెట్రోలింగ్‌లో భాగంగా ఇప్పటివరకు 427 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను, 1,903 పెయిడ్ ప్రమోషనల్ అడ్వర్టైజ్‌మెంట్లను గుర్తించి తొలగించారు. ఈ ప్రొఫైల్స్‌తో సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇప్పటికే 6 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. అక్రమ డబ్బు మార్గాలపై దృష్టి సారించిన పోలీసులు.. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# హైడ్రా బాధితులకు రేవంత్ సర్కార్ బిగ్ రిలీఫ్

## పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఏవీ రంగనాథ్ కీలక ప్రకటన

**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులను కబ్జాల నుంచి విముక్తి చేసి వాటిని పునరు ద్ధరించే క్రమంలో నివాసాలు కోల్పోతున్న పేదల పట్ల తెలంగాణ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది. పేదలను అడ్డం పెట్టుకుని చెరువులను ఆక్రమించే బడా కబ్జాదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే.. పొట్టకూటి కోసం వచ్చి గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు అన్యాయం జరగకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. చెరువుల పునరుద్ధరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం తరపున డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయనున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. శుక్రవారం మాదాపూర్‌లోని సున్నం చెరువు, రామంతాపూర్ చెరువు బాధితులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమై ఈ విషయాన్ని వెల్లడించారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు.. బాధితుల వివరాలను సేకరించే ప్రక్రియను హైడ్రా వేగవంతం చేసింది. ఈ ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా



ప్రభుత్వం సాంకేతికతను జోడించింది. గూగుల్ మ్యాప్స్, శాటిలైట్ చిత్రాల ఆధారంగా.. 2024 జూలై 19వ తేదీకి ముందే అక్కడ నివాసం ఉంటున్న వారిని గుర్తించి జాబితా సిద్ధం చేస్తున్నారు. కబ్జాదారులు పేదల పేరుతో చేసే దుష్ప్రచారానికి అడ్డుకట్ట వేస్తూ.. కేవలం అర్హులైన వారికే ఈ ప్రయోజనం చేకూరేలా పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. నగరవ్యాప్తంగా చెరువుల పరిసరాల్లో ఇళ్లు కోల్పోయిన వారందరికీ ఇదే నిబంధన వర్తిస్తుందని కమిషనర్ రంగనాథ్ వివరించారు. ఈ సమావేశంలో కమిషనర్ బాధితులతో నేరుగా మాట్లాడి వారి గోడును విన్నారు. ఉపాధి కోసం నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ వంటి జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వలస కార్మికులు, చెత్త ఏరుకుంటూ జీవించే వారు అక్కడ నివాసం ఉంటున్నట్లు గుర్తించారు. వీరికి బయట ఇళ్లు అద్దెకు దొరకని పరిస్థితుల్లో చెరువుల చెంత చేరామని బాధితులు ఆవేదన వ్యక్తం చేయగా.. ప్రభుత్వం వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా శాశ్వత గృహవసతి కల్పిస్తుందని రంగనాథ్ హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పక్కా ఆధారాలతో నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశిస్తూ.. పేదల పక్షాన నిలబడటమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. త్వరలోన్ అర్హులను గుర్తించి ఇళ్లను మంజూరు చేయనున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు.కాగా, హైడ్రా ఇప్పటికే హైదరాబాద్ నగరంలో పదుల సంఖ్యలో చెరువులను పునరుద్ధరించింది. వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడి ఫెన్సింగ్ ఏర్పాటు చేయించింది. ఇటీవల చెన్నై బృందం హైదరాబాద్ నగరాన్ని సందర్శించి హైడ్రా తీసుకుంటున్న చర్యలను ప్రశంసించింది. తమకూ ఇలాంటి వ్యవస్థ అవసరమని అక్కడి అధికారులు వ్యాఖ్యనించారు.

# కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం

**హైదరాబాద్, మే 2:** తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం.. వచ్చామని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని అడ్డంకులను అధిగమించి తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20 ఏళ్లుగా కొనసాగుతున్న తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ అలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుందని, సర్వోదయ తెలంగాణ లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు.పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్య అంశాలను తీసుకున్నట్లు కవిత తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షంగా ఉన్నా, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చినా ప్రధాన ఫోకస్‌గా ఉంటాయని చెప్పారు. ప్రజల ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యం కోసమే ఖర్చవుతోందని.. దీని వల్ల సేవింగ్స్ సాధ్యం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉచిత విద్య ఇస్తున్నా 75 శాతం మంది ప్రైవేటు సంస్థల్లో చదువుతున్నారని, వారందరికీ కూడా ఉచిత విద్య అందించేందుకు అన్ని లెక్కలు వేసినట్లు తెలిపారు. వైద్యం విషయంలో క్యాన్సర్ వంటి





వ్యాధులతో చికిత్సకు డబ్బుల్లేక చనిపోతున్న పరిస్థితి ఉందని కవిత అన్నారు. తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని లక్షలు ఖర్చైనా ప్రజల వైద్యం కోసం తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వెనకడుగు వేయదని హామీ ఇచ్చారు.రైతన్నలకు ఆత్మగౌరవం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కవిత అన్నారు. ప్రస్తుతం కల్లాల దగ్గరే వడ్లు పడి ఉండటం, కొనుగోలు కేంద్రాలు తెరవాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉందని విమర్శించారు. రైస్ ఎగుమతి చేసే అవకాశాలున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఓ రైతు మక్కల కొనుగోలు కేంద్రంలోనే మరణించిన సంఘటనను ప్రస్తావించిన కవిత.. రైతు ప్రాణానికి విలువ లేకపోవడం బాధాకరమన్నారు. రైతన్నలకు మేలు చేసే విషయంలో తాము చాలా సీరియస్‌గా పనిచేస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఉపాధి అంటే ఒక జోక్‌గా మారిందని.. యువత అవసరాలను ప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదని కవిత విమర్శించారు. 18–25 ఏళ్ల జెన్ జీ యువతను నమ్ముతున్నట్లు చెప్పారు. మంచి ఆలోచనలతో వచ్చే 25–45 ఏళ్ల వారికి రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. యువత ఉద్యోగాలు వెతకకుండా ఉద్యోగాలు ఇచ్చేలా తయారవ్వాలని.. గూగుల్, వాట్సాప్ లాంటి సంస్థలు తెలంగాణ నుంచి రావాలని ఆకాంక్షించారు.సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. 65 ఏళ్లు దాటి రిటైర్డ్ అయిన ఐఏఎస్, ఐపీఎస్‌లకు కూడా బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. అగ్రవర్ణాల్లోని పేదలు, దివ్యాంగులు, మాజీ మావోయిస్టులు, మాజీ సైనికులు, అందరికీ ఇళ్లు కట్టించడం సామాజిక న్యాయమేనని కవిత వివరించారు. అమ్మలా పాలన చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, తమ పాలన అలాంటిదే అని కవిత పేర్కొన్నారు.

# కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతోంది ఆ ఇద్దరే:



**హైదరాబాద్, మే 2:** కాంగ్రెస్ నేతలకు ఎంపీ ధర్మపురి అర్వింద్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. దేశవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరగడానికి కారణం తెలియక రాహుల్‌గాంధీ పిల్ల చేష్టలు చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఎంపీ మాట్లాడుతూ.. చెప్పులు, దుస్తులు సరిగా వేసుకోవడానికి రాని వ్యక్తి దేశంలో ప్రధాన విపక్ష పార్టీ లీడర్ అనుకోవడానికి సిగ్గుగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక చేసిందేమీ లేదని విమర్శించారు. కుటుంబ సభ్యుల ఆస్తులు పెంచుకోవడంపైనే రేవంత్‌కు శ్రద్ధ అంటూ వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కేసీఆర్ కోవర్ట్ అని ఎంపీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క సివిల్ సప్లై శాఖలోనే అత్యంత అవినీతి జరుగుతోందని అన్నారు. ఇరిగేషన్ శాఖలో కేసీఆర్ కోవర్ట్‌లనే ఉద్యోగులుగా పెట్టుకున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కంటే భారీ అవినీతి.. ఉత్తమ్ శాఖలో జరుగుతోందని అన్నారు. కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతోంది రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటూ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ప్రజాపాలన కాదు.. ప్రజావంచన ప్రభుత్వం



**హైదరాబాద్ :** ప్రజా పాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వంచనకు పాల్పడుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తో కలిసి శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజా పాలన ప్రగతి నివేదిక పేరిట నిర్వహించిన 99 రోజుల కార్యక్రమం 60 రోజులు పూర్తి కావస్తుందని , ఇప్పటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు.మొదటి దఫా తీసుకున్న దరఖాస్తులతో కాలం గడిపిన కాంగ్రెస్ ప్రజా పాలన పేరిట దగా కార్యక్రమాం నిర్వహిస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఏ ఒక్క వర్గానికి మంచి చేయడం లేదని, పాలనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. తాగునీటికి తల్లడిల్లుతున్న రాష్ట్ర ప్రజానికానికి గుక్కెడు నీళ్లు ఇవ్వలేక పోతుందని అన్నారు.కేసీఆర్ హయాంలో పట్టణ ప్రగతి, పల్లె ప్రగతిని నిర్వహించి అద్భుతమైన పాలన అందించామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గందరగోళంగా నెలకొని ఉందని, ఆర్థికంగా ఉన్నవారికే ఇండ్లు ఇస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పైన కవిత చేసిన వ్యాఖ్యల పట్ల యావత్ తెలంగాణ సమాజం చీత్కరించుకుంటుందని అన్నారు.

# కుక్కల రక్తంతో వ్యాపారం అబద్ధం.. ఇదంతా ప్లాన్ ప్రకారం జరిగిన కుట్ర.. వెంకట్ యాదవ్

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో కుక్కల రక్తంతో వ్యాపారం అంటూ ఓ వార్త సంచలనం రేపుతున్న సంగతి తెలిసిందే. దీనిపై పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఛైర్మన్ వెంకట్ యాదవ్ స్పందించారు. కుక్కల రక్తంతో వ్యాపారమంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. తమ ఆస్పత్రి అభివృద్ధిని ఓర్చుకోలేక.. కొంతమంది కావాలనే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఆదివారం రోజున హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన వెంకట్ యాదవ్.. పలు వివరాలను వెల్లడించారు.కుక్కల రక్తం మనుషులకు ఉపయోగపడదన్న వెంకట్ యాదవ్.. దీంతో దందా చేయడానికి ఏమీ ఉండదని అన్నారు. ఇటీవలి కాలంలో కుక్కలకి కేన్సర్, టిక్ ఫీవర్ వంటి రోగాలు



వస్తున్నాయని.. అలాంటి అరుదైన సమయాల్లో మాత్రమే కుక్కలకు రక్తం ఎక్కిస్తామన్నారు. తమ ఆస్పత్రి స్థాపించి సుమారుగా 15 సంవత్సరాలు కావొస్తోందన్న పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఛైర్మన్ వెంకట్ యాదవ్.. ఇప్పటివరకు లక్షల కుక్కలకు చికిత్సలు, సర్జరీలు చేశామని వివరించారు.ఈ మధ్య కాలంలో తమ ఆస్పత్రి రిఫరల్ హాస్పిటల్‌గా ఎదిగిందన్న వెంకట్ యాదవ్.. తమ మీద కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక చిన్న కుటుంబం నుంచి వచ్చి ఇలా ఎలా ఎదుగుతున్నాడనే అసూయతో కొంతమంది కావాలనే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఒకే హాస్పిటల్ నుంచి వచ్చిన కొంతమంది స్టాఫ్‌ని ఆరు నెలల క్రితం తీసుకున్నామని.. వీళ్లలో కొంతమంది పక్కా ప్లాన్ ప్రకారమే వచ్చి ఇన్‌పేషెంట్‌లో కొన్ని ఫొటోలు, వీడియోలు బయటపెట్టారని వెంకట్ యాదవ్ చెప్పుకొచ్చారు. కొంతమంది డాక్టర్లు, స్టాఫ్ కలిసి ఈ పని చేశారన్న ఆయన.. వాళ్లందరిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అలాగే పరువు నష్టం దావా కూడా వేస్తామని వెంకట్ యాదవ్ స్పష్టం చేశారు.మరోవైపు హైదరాబాద్‌లో వీధి కుక్కల రక్తంతో వ్యాపారం అంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. వీధి కుక్కల రక్తాన్ని సేకరించి.. అనారోగ్యంతో బాధపడే పెంపుడు కుక్కలకు ఎక్కిస్తూ దందా చేస్తున్నారంటూ జంతుప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా వెటర్నరీ అధికారులు చర్యలు తీసుకోవటం లేదంటూ ప్రశ్నిస్తున్నారు. ఆరోగ్యంగా, బలిష్టంగా ఉన్న కుక్కలను స్టెరిలైజేషన్ పేరుతో పట్టుకొని లీటర్ల కొద్ది రక్తాన్ని తీసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే జంతు హక్కుల ఉద్యమకర్త మేనకా గాంధీ.. ఫోటోలతో సహా తెలంగాణ జంతు సంక్షేమ సంస్థకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం స్పందించింది.

# ఓట్ల తారుమారుపై టీఎంసీ ఆరోపణ- అదంతా రాజకీయ డ్రామానే

**బంగాల్:** బంగాల్‌లో ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్‌లపై తృణమూల్ కాంగ్రెస్ చేసిన ఆరోపణలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. అధికార టీఎంసీ చేసిన ఆరోపణలను ఆ రాష్ట్ర ప్రతిపక్ష నేత, బీజేపీ సీనియర్ నాయకుడు సువేందు అధికారి తీవ్రంగా ఖండించారు. ఇవన్నీ రాజకీయ డ్రామా మాత్రమేనని, ప్రచారం కోసం టీఎంసీ చేస్తున్న ప్రయత్నమని ఆయన విమర్శించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన సువేందు అధికారి, టీఎంసీకి ప్రజల్లో మద్దతు తగ్గిపోయిందని, వచ్చే రోజుల్లో ఆ పార్టీ అధికారాన్ని కోల్పోతుందని అన్నారు."ఇది అంతా డ్రామా మాత్రమే. ఇందులో ఎలాంటి వాస్తవం లేదు. కేవలం ప్రచారం కోసం ఈ ఆరోపణలు చేస్తున్నారు. వీటికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎన్నికల్లో టీఎంసీ ఓటమి దిశగా వెళ్తోంది. వాళ్లు రాజకీయాలను వృత్తిగా మార్చుకున్నారు. అధికారంలో లేకపోతే పూర్తిగా కూలిపోతారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కావాల్సిన సీట్ల కంటే ఎక్కువ స్థానాలు మేము గెలుస్తాం" అని సువేందు అధికారి తెలిపారు.రాష్ట్రంలోని 15 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్?ను ఆయన స్వాగతించారు. అయితే ఫల్తా అసెంబ్లీ నియోజకవర్గం మొత్తంలో కూడా జరగాలని



తాను ఆశిస్తున్నట్లు చెప్పారు. "మగ్రాహట్ వెస్ట్‌లో జరిగిన దాన్ని స్వాగతిస్తున్నాం. డైమండ్ హార్బర్‌లో మరిన్ని బూత్‌లలో, అలాగే ఫల్తా సెగ్మెంట్ మొత్తంలో కనీసం 60 బూత్‌లలో రీ-పోలింగ్ జరగాల్సింది" అని తెలిపారు. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని ఫల్తా నియోజకవర్గంలోని కొన్ని పోలింగ్ బూత్‌లలో బీజేపీ సింబల్ తామరపువ్వును టేప్‌తో కప్పివేశారని ఆరోపించారు. "వారు (ఈసీఐ) ఏదో ఆలోచిస్తున్నారు, వారికి ఒక పద్ధతి ఉంది. పరిశీలకుడి నివేదిక, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్‌బుక్, సీసీటీవీ ఫుటేజ్ వంటి వాటితో వారికి ఒక వ్యవస్థ ఉంది, దానితో వారు ఆ పని చేస్తున్నారు. నేను ఎన్నికల సంఘాన్ని గౌరవిస్తాను, మమతా బెనర్జీ గౌరవించినంతగా కాదు" అంటూ విమర్శించారు.ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్‌ల విషయంలో టీఎంసీ తీవ్ర ఆరోపణలుమరోవైపు, ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్‌ల విషయంలో టీఎంసీ తీవ్ర ఆరోపణలు చేసింది. బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులు లేకుండానే బ్యాలెట్ బాక్సులు తెరిచారని ఆరోపించింది. ఇది బహిరంగంగా ప్రజాస్వామ్య హత్యేనని టీఎంసీ వ్యాఖ్యానించింది. సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో టీఎంసీ ఓ వీడియోను కూడా పోస్టు చేసింది. ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్ గదులను అనుమానాస్పదం గా తెరిచినట్లు ఆరోపిస్తూ, ఇది భారీ ఎన్నికల మోసానికి సంకేతమని పేర్కొంది.టీఎంసీ ఆరోపణలను ఖండించిన బంగాల్ ప్రధాన ఎన్నికల అధికారి అయితే టీఎంసీ ఆరోపణలను బంగాల్ ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్ ఖండించారు. ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్‌లు పూర్తిగా భద్రంగా ఉన్నాయని, ఇందులో ఎలాంటి వివాదం లేదని స్పష్టం చేశారు. "ఎక్కడా సీసీటీవీలు ఆపలేదు. మొత్తం ఎనిమిది స్ట్రాంగ్‌రూమ్‌లకు సంబంధించిన ప్రత్యక్ష దృశ్యాలు ప్రసారం అవుతున్నాయి. అందులో ఏడూ ఈవీఎంలకు, ఒకటి పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించినవి. మూడు అంచెల భద్రత కల్పించాం. రాజకీయ పార్టీల ప్రతినిధులు బయట కూర్చొని అన్ని చూడొచ్చు" అని అగర్వాల్ పేర్కొన్నారు.ఇక, సాయంత్రం నాలుగు గంటల సమయంలో పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్‌రూమ్‌ను నిబంధనల ప్రకారం తెరిచామని, దీనిపై అన్ని రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు ముందుగానే సమాచారం ఇచ్చామని అగర్వాల్ చెప్పారు. రిటర్నింగ్ ఆఫీసర్ ద్వారా సమాచారం పంపించామని పేర్కొన్నారు. అలాగే, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇలాంటి ఆరోపణలు సహజమని, కౌంటింగ్ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతుందని చెప్పారు. ఎన్నికలు ఎలా అయితే, ప్రశాంతంగా జరిగాయో, ఓట్ల లెక్కింపూ అలాగే జరుగుతుందని స్పష్టం చేశారు.కాగా, ఇటీవలే బంగాల్‌లో రెండో దశ పోలింగ్ ముగిసింది. అందులో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 92.67 శాతం పోలింగ్ నమోదైంది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం మరింత ముదురుతోంది. మరోవైపు, ఓట్ల లెక్కింపు మే 4న జరగనుంది. దీంతో గెలుపెవరన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది.

# బీజేపీలో చేరిన ఆప్ రాజ్యసభ ఎంపీ అరెస్ట్‌కు రంగం సిద్ధం

**న్యూఢిల్లీ:** ఇటీవల బీజేపీలో చేరిన ఆమ్ ఆద్మీ పార్టీ ( ఆప్ ) రాజ్యసభ సభ్యుడు సందీప్ పాఠక్‌పై పంజాబ్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యా యి. ఆయనపై నాన్-బెయిల్‌బుల్ కేసు నమో దైన నేపథ్యంలో అరెస్టును ఎదుర్కొనే అవకాశం ఉంది. దీంతో అరెస్ట్ నుంచి తప్పించుకోడానికి ఆయన శనివారం న్యూఢిల్లీలోని తన అధికారిక నివాసం నుంచి ఆయన బయటకు వెళ్లినట్టు నివేదికలు చెబుతున్నాయి. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్‌ను వీడి, బీజేపీలో చేరిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలలో పాఠక్ కూడా ఒకరు.ఎంపీ పాఠక్ అధికారిక నివాసం వెలుపల భద్రతను పెంచుతున్న దృశ్యాలు, ఆయన ఇంటి వెనుక ద్వారం నుంచి బయటకు వచ్చి కారులో కూర్చోవడం, ఆపై వెళ్లిపోతున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఆయన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి, రహస్య ప్రదేశానికి వెళ్లిపోయా రని, కేసులో ఎంపీకి ఉపశమనం కల్పించేం దుకు బీజేపీ తన లీగల్ టీమ్‌ను రంగంలోకి దించుతోందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే, ఆయనపై ఎందుకు కేసు నమోదయ్యి యరాలేదు.ఆప్ తన సూత్రాలు, విలువలు, మౌలిక నైతికత నుంచి పక్కకు తప్పుకుందని ఆరోపిస్తూ.. రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, క్రికెటర్ హర్భజన్ సింగ్, రాజిందర్ గుప్తా, స్వాతి మాలివాల్, విక్రమ్‌జిత్ సాహ్నీలు ఏప్రిల్ 24న పార్టీ నుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించారు. మాలివాల్




మినహా మిగతా ఆరుగురు పంజాబ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఆప్‌కు చెందిన మొత్తం 10 మంది రాజ్యసభ ఎంపీలలో మూడింట రెండొంతుల మంది పార్టీ మారడంతో ఫిరాయింపుల నిరోధక చట్టం రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం వారిలో ఎవరూ అనర్హతకు గురయ్యే అవకాశం లేదు. దీనిపై మే 5న రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుస్తున్నట్టు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రకటించారు. ఇలాంటి చర్యలు ప్రజా తీర్పుకు ద్రోహం చేయడమే అని ఆయన నొక్కి చెప్పారు.ఆప్ నుంచి రాజ్యసభ ఎంపీలు వైదొలగడంతో పంజాబ్ అసెంబ్లీలో మాన్ అవిశ్వాస తీర్మానం ఎదుర్కొన్నారు. మే డే రోజున ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశం సందర్భంగా తీర్మానం పెట్టగా.. మాన్ నెగ్గారు. మొత్తం 117 మంది సభ్యులున్న పంజాబ్‌లో ఆప్‌కి 94 మంది, కాంగ్రెస్‌కు 16, శిరోమణి అకాలీదళ్‌కు మూడు, బీఎస్పీకి ఒకరు, బీజేపీకి ఎమ్మెల్యేలు, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే ఉన్నారు.

# అస్సాంలో హోటల్ పాలిటిక్స్ సంకేతాలు.. రంగంలోకి కాంగ్రెస్ పార్టీ ట్రబుల్ మేకర్ డీకే



**గువాహటి:** అస్సాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మే 4న వెలువడనుండటంతో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. ఎమ్మెల్యేలను కాపాడుకు నేందుకు పార్టీ ట్రబుల్ షూటర్‌గా పేరున్న కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను రంగంలోకి దింపింది. ఆయనతో పాటు, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ ఎన్నికల కౌంటింగ్‌కు ముందే పార్టీ అభ్యర్థులను కలుసుకునేందుకు అసోం చేరుకున్నారు. పార్టీ ఎమ్మెల్యేలు ఫిరాయింపుల బారిన పడకుండా వారిని కాపాడుకునేందుకు ఇక్కడకు వచ్చినట్టు గువాహటిలో శనివారంనాడు మీడియాతో మాట్లాడుతూ డీకే చెప్పారు.'మా ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు ఇక్కడకు వచ్చాను. ఎమ్మెల్యేలకు మార్గదర్శకం చేసి పార్టీకి వెన్నుద న్నుగా ఉంటాను. ఎమ్మెల్యేలను కాపాడుకుం టాం' అని డీకే శివకుమార్ చెప్పారు. ఫిరాయిం పుల నుంచి పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకు నేందుకు 'హోటల్ పాలిటిక్స్' నడపడంలో డీకే సమర్థుడనే పేరుంది.'ఇండియా' కూటమిదే ప్రభుత్వంఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నా, లేకున్నా వాటిని తాను నమ్మనని, తన అంచనాలు తనకు ఉన్నాయని చెప్పారు. ఎన్నికలు జరిగిన ప్రతి రాష్ట్రంలోనూ 'ఇండియా' కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తుందని పార్టీ కార్యకర్తలు కూడా ధీమాగా ఉన్నారని చెప్పారు. పార్టీ నాయకులపైన, అస్సాం ఓటర్లపైనా తనకు నమ్మకం ఉందన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, అది సాకారం అవుతుందని చెప్పారు. కాగా, రాష్ట్ర నాయకత్వం, పార్టీ అభ్యర్థులతో తాను, డీకే శివకుమార్ ఈరోజు సమావేశమవుతున్నట్టు భూపేష్ బఘేల్ తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ అనేవి కాపీ-పేస్ట్ వ్యవహారమని, ఎన్నడూ నిజం కావని అభిప్రాయం వ్యక్తం చేశారు.అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే వరుసగా మూడోసారి కూడా అధికారాన్ని నిలబెట్టుకుంటుందని ఎగ్జిట్ పోల్స్ జోస్యం చెప్పాయి. 126 సీట్లలో ఎన్డీయే 88 నుంచి 100 సీట్లు గెలుచుకుంటుందని, కాంగ్రెస్‌కు 24-36 సీట్లు వస్తాయని 'యాక్సిస్ మై ఇండియా' జోస్యం చెప్పింది.

# 'ఓట్ల లెక్కింపు విషయంలో ఈసీ నిర్ణయమే ఫైనల్'- మమతా సర్కార్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు

**బంగాల్:** బంగాల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కేవలం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులనే నియమించారని టీఎంసీ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఎన్నికల సంఘం నిర్ణయం నిబంధనలకు విరుద్ధంగా లేదని అభిప్రాయపడింది. కేవలం కేంద్రప్రభుత్వ పూల్ నుంచే సిబ్బందిని ఎంచుకునే అధికారం ఈసీకి ఉందని సుప్రీం తెలిపింది. ఓట్ల లెక్కింపు సమయంలో టీఎంసీ ప్రతినిధులు కూడా ఉంటారు కాబట్టి ఆందోళన అవసరం లేదని పేర్కొంది.కౌంటింగ్ కేంద్రాల వద్ద కేంద్ర ప్రభుత్వ సిబ్బందిని నియమించాలన్న ఈసీ నిర్ణయాన్ని టీఎంసీ అంతకుముందు కలకత్తా హైకోర్టులో సవాల్ చేసింది. వారిని సూపర్‌వైజర్లుగా, అసిస్టెంట్లుగా నియమిస్తే బీజేపీకి అనుకూలంగా పనిచేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేసింది. అయితే ఈసీ నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించడంతో టీఎంసీ సుప్రీంను ఆశ్రయించింది. ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్లుగా కేంద్ర అధికారులు ఉన్నా, మళ్లీ అదనంగా కేంద్ర సిబ్బందే ఎందుకని ప్రశ్నించింది. ఈసీ సర్క్యులర్ ప్రకారం రాష్ట్ర అధికారులను చేర్చుకోవాల్సి ఉన్నా, వారిని నియమించడం లేదని ఆరోపించింది. ఈ సమయంలో ఎన్నికల



కమిషన్ న్యాయవా దులు స్పందించారు. ఓట్ల లెక్కింపుపై పూర్తి పర్యవేక్షణ అధికారం రిటర్నింగ్ అధికారికే ఉంటుందని, ఆయన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి అని గుర్తుచేశారు. కాబట్టి టీఎంసీకి అనుమానం అవసరం లేదని ఈసీ కోర్టుకు తెలిపింది. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం, ఈసీతో ఏకీభవించింది.'ఓట్ల లెక్కింపు సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారు' ఈ సందర్భంగా, ఎన్నికల సంఘం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది డీ.ఎస్. నాయుడు, రిటర్నింగ్ అధికారి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి అని, ప్రభుత్వ ఉద్యోగులను ఏ విభాగం నుంచైనా సిబ్బందిని నియమించే అధికారం ఆయనకు ఉంటుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని చెప్పారు. ప్రతి అభ్యర్థికి వారి స్వంత కౌంటింగ్ ఏజెంట్ కూడా ఉంటారని తెలిపారు. అలాగే, టీఎంసీ ఆందోళనలు నిరాధారమైనవని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి బదులుగా కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల (పీఎస్‌యూ) ఉద్యోగుల నుంచి లెక్కింపు ఎ, సహాయకులను నియమించాలన్న ఈసీ నిర్ణయంలో ఎలాంటి చట్టవిరుద్ధత లేదని పేర్కొంటూ టీఎంసీ పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఆ పిటిషన్‌ను ఏప్రిల్ 30న కోల్?కతా హైకోర్టు కొట్టివేసింది. దీంతో మమత సుప్రీం ఆశ్రయించిన నేపథ్యంలో న్యాయస్థానం ఈ విధంగా స్పందించింది.మమతకు న్యాయపరమైన దెబ్బ! మరోవైపు, మమతా దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చడంపై బీజేపీ స్పందించింది. కోర్టు నిర్ణయం మమతా బెనర్జీకి న్యాయపరమైన ఎదురుదెబ్బ అని బీజేపీ సీనియర్ నాయకుడు అమిత్ మాల్వీయా పేర్కొన్నారు. అయితే, మాల్వీయా వ్యాఖ్యలపై టీఎంసీ నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు.మే 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ-వేడెక్కిన రాష్ట్ర రాజకీయాలుకాగా, 294 అసెంబ్లీ స్థానాలకు గానూ బంగాల్ అసెంబ్లీకి ఏప్రిల్ 23, ఏప్రిల్ 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరిగింది. అయితే, మే 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ఈ క్రమంలో మరో కీలక పరిణామం జరిగింది. అయితే, బంగాల్?లోని రెండు నియోజక వర్గాల్లో ఎన్నికల అక్రమాలు జరిగాయన్న ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో మళ్లీ ఎన్నికలు (రీపోలింగ్?) నిర్వహించారు ఈసీ అధికారులు. మగ్రాహా? పశ్చిమ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని 11 పోలింగ్ కేంద్రాల్లో, డైమండ్ హార్బర్‌లోని 4 బూత్?ల్లో రీపోలింగ్ నిర్వహించారు.

# ఇరాన్‌తో యుద్ధం ముగిసిందన్న వైట్‌హౌస్ కాంగ్రెస్ అనుమతి అవసరం లేదంటూ ట్రంప్ వాదన

**అమెరికా:** ఇరాన్‌తో యుద్ధం పై అమెరికా కీలక ప్రకటన చేసింది.. ఇరాన్‌తో యుద్ధం ఆపేసి నట్లు వైట్ హౌస్ కాంగ్రెస్‌కు తెలిపింది. ఏప్రి ల్‌లో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంతోనే యుద్ధం ముగిసినట్లు ప్రకటించింది. 60 రోజుల గడువు (వార్ పవర్స్ యాక్ట్ ప్రకారం) మే 1తో ముగియడంతో ప్రకటన చేశారు. గత నెలలో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చినప్పటి నుంచి దాడులు జరగలేదని.. ఇరాన్‌తో ముప్పు తొలగిపోలేదంటున్నారు ట్రంప్. ఆ దేశ నాయకత్వం గందరగోళంలో ఉందని.. తాము దాడులు ఆపినంత మాత్రాన.. యుద్ధం ముగిసి నట్లు కాదన్నారు. ఇరాన్ కొత్త ప్రతిపాదనను పంపిందని.. కానీ తాను ఆ ప్రతిపాదనతో సంతృప్తిగా లేనని.. ఏం జరుగుతుందో చూద్దామన్నారు.ఇరాన్‌తో యుద్ధానికి అనుమతి పొందాల్సిన అవసరం లేకుండా అమెరికా



జాగ్రత్త పడింది. ఇరాన్‌పై తాము చేస్తున్నది యు ద్ధమే కాదంటున్నారు అధ్యక్షుడు ట్రంప్. యుద్ధంపై 60 రోజుల్లోగా కాంగ్రెస్ అనుమతి తీసుకోవాలని చెప్పడం చట్ట విరుద్ధమని అమెరికా అధ్యక్షుడి వాదన. సెనెట్‌లో విచారణకు హాజరైన అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్.. ఇరాన్‌పై అమెరికా సైనిక చర్య 60 రోజులకు మించి కొనసాగలేదన్నారు. అందుకే 1973 నాటి చట్టానికి అనుగుణంగా ఆ యుద్ధానికి కాంగ్రెస్ అనుమతి పొందాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. 60రోజుల్లోగా చట్టసభ ఆమోదం పొందాలన్న నిబంధన ప్రస్తుతానికి వర్తించదన్నారు.1973 చట్టం ప్రకారం అమెరికా ఏదైనా దేశంపై సైనిక చర్యకు దిగితే 60 రోజుల్లోగా అమెరికా చట్టసభ కాంగ్రెస్ అనుమతి తీసుకోవాలి.. లేకపోతే యుద్ధం ఆపేయాలన్న నిబంధ ఉంది. వాస్తవానికి అమెరికా ఫిబ్రవరి 28న ఇరాన్‌పై యుద్ధం ప్రారంభించగా.. చట్టసభ కాంగ్రెస్‌కు మార్చి 2న అధికారికంగా సమాచారం ఇచ్చింది. ఈ క్రమంలో శుక్రవారంతో 60 రోజులు పూర్తవుతోంది. అయితే ఇరాన్‌పై చేప ట్టిన సైనిక చర్య గడువుకు మించి కొనసా గలేదని.. అందుకే కాంగ్రెస్ అనుమతి అవసరం లేదనేది ట్రంప్ వాదన. ప్రతిపక్ష డెమోక్రాట్లు 60 రోజుల అనుమతి వాదన చేస్తున్నారని.. వాళ్లసలు దేశ భక్తులే కాదని ట్రంప్ ఘాటుగా స్పందించారు.ఇదిలా ఉంటే అమెరికా అధ్యక్షు డు ట్రంప్ ఈయూపై మరోసారి సుంకాల మోత మోగించారు. అమెరికాతో ఈయూ కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈయూ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే కార్లు, ట్రక్కులపై సుంకాన్ని 25 శాతానికి పెంచుతు న్నట్లు ప్రకటించారు. అమెరికా తీసుకున్న నిర్ణయంతో ఆయా దేశాల్లో ఆటోమొబైల్ రంగంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని చెబుతున్నారు. అమెరికా ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే ఎవరికైనా ఇలాంటి చర్యలు తప్పవని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు.

# ఐఐటీ జోధ్‌పూర్‌లో తాగునీటి సమస్య.. వాటర్ ట్యాంకర్ వద్ద క్యూ కట్టిన విద్యార్థులు

**జైపూర్:** ప్రతిష్టాత్మక విద్యా సంస్థ ఐఐటీ జోధ పూర్‌లో తాగునీటి సమస్య కొరత ఏర్పడింది. దీంతో క్యాంపస్‌కు వాటర్ ట్యాంకర్ తెప్పించా రు. ఈ నేపథ్యంలో నీటిని పట్టుకునేందుకు విద్యార్థులు క్యూకట్టారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. జాతీయ ప్రాముఖ్యత కలిగిన రాజస్థాన్‌లోని ఐఐటీ జోధ్ పూర్‌లో తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాల పరంగా పలు సమస్యలున్నాయి. ఈ నేపథ్యంలో చదువు, పరిశోధనలపై దృష్టి పెట్టాల్సిన విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. తాగునీటి కొరత నేపథ్యంలో వాటర్ ట్యాంకర్ నుంచి నీటిని పట్టుకునేందుకు పోటీపడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.కాగా, ఐఐటీ జోధ్‌పూర్ డైరెక్టర్ అవినాష్ కుమార్ అగర్వాల్ దీనిపై స్పందించారు. రాజస్థాన్‌లో శుభ్రమైన నీటి సరఫరా లేని ఏకైక కేంద్ర సంస్థ ఐఐటీ



జోధ్‌పూర్ మాత్రమే అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నీటి సరఫరా జరుగుతున్నట్లు చెప్పారు. అయితే వోల్టేజ్ హెచ్చుతగ్గుల కారణంగా పంపింగ్ స్టేషన్‌లోని మోటార్ దెబ్బతినడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని అన్నారు.మరోవైపు సిబ్బంది 30 గంటలు శ్రమించారని, నీటి సరఫరాను పునరుద్ధరించారని ఐఐటీ జోధ్‌పూర్ డైరెక్టర్ వివరించారు. నీటి సరఫరా అంతరాయం సమ యంలో సుర్‌పురా గ్రామం నుంచి వాటర్ ఏర్పాటు చేసుకోవాల్సి వస్తున్నదని వాపోయారు..

# ఊరేగింపుగా పెళ్లికి వెళ్తున్న వరుడు.. కాల్పులు జరిపి హత్య

**లక్నో:** ఒక వరుడు తన బంధువులతో కలిసి ఊరేగింపుగా పెళ్లి వేదిక వద్దకు బయలుదేరాడు. మార్గమధ్యలో కొందరు వ్యక్తులు అతడిపై కాల్పులు జరిపి పారిపోయారు. బుల్లెట్ గాయాలైన వరుడు కారులోనే కుప్పకూలి మరణించాడు. ఉత్తరప్రదేశ్‌లోని జౌన్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బదౌర్ గ్రామానికి చెందిన 27 ఏళ్ల ఆజాద్ బింద్ శుక్రవారం పెళ్లికొడుకుగా ముస్తాబయ్యాడు. తన బంధువులతో కలిసి ఊరేగింపుగా కారులో పెళ్లి వేదిక వద్దకు బయలు దేరాడు.కాగా, శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ముఖానికి ముసుగులు ధరించిన వ్యక్తులు బైక్‌పై వచ్చారు. వరుడు ఉన్న కారును అడ్డగించారు. ఆజాద్ బింద్‌పై పలు రౌండ్లు కాల్పులు జరిపి పారిపోయారు. వధువు బంధువైన ప్రియుడు వరుడ్ని హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు.ఫోన్ కాల్స్ పరిశీలిస్తామని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని పోలీస్ అధికారి తెలిపారు.

# ఇద్దరు మోస్ట్ వాంటెడ్ ఆర్థిక నేరగాళ్ల అరెస్టు.

**న్యూఢిల్లీ:** ఇద్దరు మోస్ట్ వాంటెడ్ నేరస్తులను భారత్ పట్టుకున్నది. యూఏఈ అధికారుల సహకారంతో వాళ్లను అరెస్టు చేశారు. దొంగ పాస్‌పోర్టు రాకెట్ నడిపిన కేసులో అలోక్ కుమార్.. ఎస్బీఐ బ్యాంకులో 2672 కోట్ల మోసానికి పాల్పడిన కమలేశ్ పరేక్‌ను భారత్ అరెస్టు చేసింది. యూఏఈ నుంచి ఆ ఇద్దర్నీ భారత్‌కు తీసుకువచ్చారు. వేర్వేరు ఆపరేషన్స్ నిర్వహించి ఆ ఇద్దర్నీ అదుపులోకి తీసుకున్నారు. సీబీఐతో పాటు విదేశాంగ శాఖ





ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నది. నకిలీ పాస్‌పోర్టు రాకెట్ నడిపిన అలోక్ కుమార్ అలియాస్ యశ్‌పాల్ సింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కోట్లల్లో బ్యాంకు మోసాలకు పాల్పడ్డ కమలేశ్ పరేక్‌ను కూడా యూఏఈలోనే అరెస్టు చేశారు. ఆర్థిక నేరగాళ్ల విషయంలో భారత్ సీరియస్‌గా ఉన్న విషయం తెలిసిందే.అలోక్ కుమార్ అలియస్ యశ్‌పాల్ సింగ్.. హర్యానా పోలీసుల వాంటెడ్ జాబితాలో ఉన్నాడు. అతనిపై చీటింగ్, ఫోర్జరీ, నేరపూరిత కుట్ర కేసులు ఉన్నాయి. క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న నేరగాళ్లకు ఫేక్ ఐడీ, విదేశీ అడ్రస్‌లతో పాస్‌పోర్టులు ఇప్పించాడతను. ఆ రాకెట్‌లో అలోక్ ప్రధాన నిందితుడు. కొందరికి ఇమ్మిగ్రేషన్ ఇప్పించినట్లు కూడా అతనిపై అభియోగాలు ఉన్నాయి.

ఆదివారం, మే, 03, 2026
TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# మీ భర్తదే పెత్తనమా - ఇలా చేయాలంటున్న నిపుణులు!



భార్యాభర్తల్లో ఇద్దరూ సమానమే. కానీ, కొంతమంది భర్తలు తమ భార్యలపై అన్ని విషయాల్లోనూ ఆధిపత్యం ప్రదర్శిస్తుంటారు. ఇలాంటి వారిని'కాశ్రీజూష్టు ఎబంఎుఖఅఌ అని అంటారు. అయితే, ఇలాంటి వాళ్లతో గొడవకు దిగకుండా, అదే సమయంలో ఆత్మ గౌరవాన్ని కోల్పోకుండా సమస్యను పరిష్కరించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!నచ్చజెప్పండి : దంపతుల మధ్య ఏ గొడవ ఉన్నా కలిసి కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారమవుతుందట. ఆధిపత్యం ప్రదర్శించే భర్త విషయంలోనూ ఇది వర్తిస్తుందంటున్నారు నిపుణులు. అయితే, ఎదుటి వ్యక్తి కోపంలో ఉన్నప్పుడు ఏం చెప్పినా వారికి అర్థం కాదని చెబుతున్నారు. అందుకే, తను కాస్త ప్రశాంతంగా ఒకచోట కూర్చున్నప్పుడు వెళ్లి.. తన ప్రవర్తన వల్ల మీరు ఎంత ఇబ్బంది పడుతున్నారో విడమరిచి చెప్పాలని సూచిస్తున్నారు. మీ ఇద్దరి మధ్య జరిగే గొడవల వల్ల ఇటు మీరు, అటు పిల్లలు ఎంతలా సతమతమవుతున్నారో వాళ్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేయాలని సూచిస్తున్నారు. అలాగే, వారు అలా ప్రవర్తించడానికి గల కారణాలేంటో కూడా ప్రేమ పూర్వకంగానే అడిగి తెలుసుకోవాలని చెబుతున్నారు. ఇలా ఇద్దరి మధ్య జరిగే సానుకూల చర్చ నెమ్మదిగానైనా మీ భాగస్వామిలో మార్పు తీసుకొచ్చే అవకాశం ఉందంటున్నారు.రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే - ముఖం అందంగా మెరిసిపోతుందట! ఆధారపడద్దు : ఆర్థిక స్వేచ్ఛ ఉన్న మహిళల కంటే.. వ్యక్తిగతంగా, ఆర్థికంగా తమపై ఆధారపడే భార్యల విషయంలోనే చాలా మంది భర్తలు ఆధిపత్యం ప్రదర్శించాలని చూస్తుంటారు. ఈ క్రమంలో తమ భార్యలను తక్కువ చేసి మాట్లాడటం, చూడటం లాంటివి చేస్తుంటారు. వాళ్ల అభిప్రాయాలను, నిర్ణయాలను ఏ మాత్రం లెక్క చేయారు. ఇలాంటి భర్తలతో వేగలేక, తాము పడుతోన్న బాధను ఎవరితో చెప్పుకోలేక లోలోపలే కుమిలిపోతుంటారు చాలా మంది. ఇలాంటప్పుడు.. మీలో ప్రతిభ ఉంటే, మిమ్మల్ని మీరు నిరూపించుకోగలరన్న నమ్మకం ఉంటే ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని నిపుణులు సూచిస్తున్నారు. మీ చదువు, ట్యాలెంట్?కి తగ్గ ఉద్యోగం వెతుక్కునే ప్రయత్నం చేయమంటున్నారు. ఇందుకు మీ భర్త అడ్డుపడినట్లయితే.. ఇద్దరి సంపాదన ఉంటే అది కుటుంబానికే మంచిదని సానుకూలంగా మాట్లాడే ప్రయత్నం చేయాలని సలహా ఇస్తున్నారు. ఇలా మీ కాళ్ల మీద మీరు నిలబడగలిగితే ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం రెట్టింపవుతాయని పేర్కొంటున్నారు. ఇది పరోక్షంగా అనుబంధానికి మేలు చేస్తుందని తెలియజేస్తున్నారు.ఆఖరి ప్రయత్నంగా : ఎదుటివారు తమను తక్కువ చేసి చూస్తున్నారంటే.. కోపం కట్టలు తెంచుకోవడం సహజం. అలాగని, ఎంత ప్రయత్నించినా వాళు మారట్లేదని.. మీరూ వాళ్లలాగే గట్టిగా అరవడం, గొడవకు దిగడం అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. ఇలా చేస్తే సమస్య పరిష్కారమవకపోగా.. మరింత జఠిలమవుతుందని చెబుతున్నారు. కాబట్టి, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోతే.. ఆఖరి ప్రయత్నంగా ఇద్దరూ కలిసి మానసిక నిపుణుల దగ్గరికి కౌన్సెలింగ్?కి వెళ్లాలని సూచిస్తున్నారు. తద్వారా, మీ భర్త ప్రవర్తనకు గల కారణాలేంటో తెలుసుకొని, వాళ్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వడం, ఇద్దరితో మరోసారి మాట్లాడడం వంటివి చేస్తారట. దీనివల్ల కొంత వరకు ఫలితం ఉండచ్చని చెబుతున్నారు.

# అనుగుణంగా ఉంటూనే, అభివృద్ధి చెందుతున్న మోటార్‌స్పోర్ట్ ఫార్మాట్‌లను ప్రోత్సహిస్తుంది.



భారత్?లో ఆఫ్-రోడ్ రేసింగ్?పై 'హోండా' ఫోకస్- కొత్త బైక్‌లు విడుదలయ్యే అవకాశం! ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా మోటార్‌సైకిల్ ఒ స్కూటర్ ఇండియా (ఎమీ×), భారతదేశం కోసం తన మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో కీలక మార్పును ప్రకటించింది. దీని ప్రకారం, కంపెనీ ఇకపై ఆఫ్-రోడ్ రేసింగ్‌పై మరింత దృష్టి పెట్టనుంది. తమ దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ర్యాలీయింగ్, మోటోక్రాస్, ఎండ్యూరెన్స్ రేసింగ్ రంగాలలో హోండాకు ఉన్న ప్రపంచవ్యాప్త ప్రావీణ్యానికి భారతదేశంలో ఆఫ్-రోడ్ రేసింగ్ ప్రజాదరణ పెరుగుతోందని ఎమీ× భావిస్తోంది, ఎందుకంటే ఇది అపారమైన వినోదాన్ని అందించడంతో పాటు విస్తృత ప్రేక్షకులకు సులభంగా అందుబాటులో ఉంటుంది. మోటార్‌స్పోర్ట్‌పై ప్రజల ఆసక్తి ర్యాలీలు, సూపర్‌క్రాస్, డర్ట్-బేస్డ్ ఫార్మాట్‌ల వైపు ఎక్కువగా మళ్లుతోందని కంపెనీ గమనించింది. తత్ఫలితంగా, తమ రేసింగ్ కార్యక్రమం ఈ మారుతున్న ధోరణిని ప్రతిబింబించేలా చూసుకోవాలని కంపెనీ కోరుకుంటోంది.ఈ మార్పులో భాగంగా, హోండా మోటార్‌సైకిల్ ఆఫ్-రోడ్ విభాగంలో తన ఉనికిని విస్తరిస్తూ, సర్క్యూట్ రేసింగ్ కార్యకలాపాలలో తన ప్రమేయాన్ని క్రమంగా తగ్గించుకుంటుంది. భారత్, విదేశాలలో వేగంగా ప్రజాదరణ పొందుతున్న ఫార్మాట్‌లలో పాల్గొనేందుకు రైడర్లకు మరిన్ని గొప్ప అవకాశాలను కల్పించే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది.సుదీర్ఘ రేసింగ్ ప్రస్థానం: గత రెండు దశాబ్దాలుగా భారతదేశపు రేసింగ్ రంగంలో హోండా మోటార్‌సైకిల్ ఒక అంతర్భాగంగా కొనసాగుతోంది. ఈ సంస్థ 2008లో 'ఎశీఅఝ ాాఅవ ఘీఎవ ఝఎవ'ను ప్రారంభించింది. అప్పటి నుంచి, 'ఇండియన్ నేషనల్ మోటార్?సైకిల్ రేసింగ్ ఛాంపియన్?షిప్' () వంటి పోటీలలో ఇది క్రమం తప్పకుండా పాల్గొంటోంది. అంతేకాకుండా, కంపెనీ రైడర్ శిక్షణలో కూడా ఇన్వెస్ట్ చేస్తోంది. దీనిలో భాగంగా చీఖీ250= వీశీశీ3-ఒజూపంపిస్తోంది. ఆఫ్-రోడ్ రైడింగ్‌పై తిరిగి దృష్టి సారించడంతో మోటోక్రాస్, ర్యాలీ రేసింగ్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మాట్లలో రైడర్ల కోసం మరిన్ని ప్రవేశ మార్గాలను సృష్టించాలని కంపెనీ ఇప్పుడు లక్ష్యంగా పెట్టుకుంది. మోటార్‌సైకిళ్లకు ప్రయోజనాలు: మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో ఈ మార్పు భవిష్యత్ ఉత్పత్తులపై కూడా ప్రభావం చూపవచ్చు. హోండా మోటార్‌సైకిల్ ఇండియా మెరుగైన అడ్వెంచర్, ఆఫ్-రోడ్ సామర్థ్యాలు కలిగిన మరిన్ని మోటార్‌సైకిళ్లను తన ఉత్పత్తి శ్రేణిలో చేర్చాలని యోచిస్తోంది. విభిన్న భూభాగాలపై రైడింగ్ పట్ల వినియోగదారుల ఆసక్తి క్రమంగా పెరుగుతోంది, ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ సన్నద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

# వేంకటేశుని నామస్మరణతో 32 వేల సంకీర్తనల- భక్తి సాగరంలో అమృతధారగా అన్నమయ్య జీవితం

బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే!' అంట ఈ చరాచర సృష్టి మొత్తం వ్యాపించి ఉన్నది శ్రీనివాసుడే అని భావించి తన కీర్తనలతో కొండలలో నెలకొన్న కోనేటిరాయుని స్వరాభిషేకం చేసిన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుని జయంతి సందర్భంగా ఆ మహనీయుని జీవిత విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.జననంఎందరో మహనీయులు జన్మించిన వైశాఖమాసంలోనే శ్రీ అన్నమాచార్యులు కూడా జన్మించాడు. అన్నమయ్య మే 9, 1408 వ సంవత్సరంలో కడప జిల్లా మండలంలోని తాళ్లపాకలో జన్మించారు.



**అదృశ్య తేజస్సు ప్రసాదించిన దివ్య ఖడ్గం**

శ్రీనివాసుని భక్తులైన నారాయణసూరి, లక్కమాంబ దంపతులకు సంతానం లేకపోవడంతో తీవ్ర వ్యధకు గురయ్యారు. ఈ పుణ్య దంపతులు సంతానం కోసం చేయని వ్రతం లేదు. తమకు సంతానం ప్రసాదించమని ఆ దంపతులు వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమల చేరుకొని స్వామి మందిరంలోకి ప్రవేశించారు. గరుడ స్థంభం వద్ద సాష్టాంగపడి మ్రొక్కారు. ఆ సమయంలో వాళ్లకు ఏదో మైకం కమ్మినట్లైంది. కళ్లు మిరుమిట్లు గొలిపే ఒక తేజస్సు కనిపించి ధగధగ మెరిసే ఖడ్గాన్ని వాళ్ల చేతుల్లో పెట్టి అదృశ్యమైంది. ఆ విధంగా వేంకటేశ్వరస్వామి తన నిజ ఖడ్గమైన నందకాన్ని ఆ పుణ్య దంపతులకు ప్రసాదించాడు. వాళ్లు పరమానందంతో వేంకటపతిని దర్శించి, సంతోషంతో తాళ్లపాకకు తిరిగి వచ్చారు.

**అన్నమయ్య జననం**

కొంతకాలానికి లక్కమాంబ గర్భవతి అయింది. వైశాఖ మాసం పౌర్ణమి రోజు విశాఖ నక్షత్రంలో ఆ పుణ్య దంపతులకు అన్నమయ్య జన్మించాడు. ఆ దంపతుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. బాల్యంలో అన్నమయ్య మాటిమాటికీ వెంకన్న పేరు చెబితేనే ఉగ్గుపాలు త్రాగేవాడు. వేంకటపతికి మొక్కమని చెబితేనే మొక్కేవాడు. వేంకటపతి మీద జోల పాడితే నిద్ర పోయేవాడు.

**తిరుమల పయనం**

ఊరికే పాటలు పాడుతూ ఉంటే జీవనం ఎలా సాగుతుందని పెద్దలు మందలించిన మీదట పశువుల కోసం గడ్డి కోయడానికి అడవికి వెళ్లిన అన్నమయ్య జీవితం ఆ రోజు నుంచి గొప్ప మలుపు తిరిగింది. వేంకటనాథుని దర్శనం కోసం తిరుమల వెళ్తున్న యాత్రికుల గుంపుతో కలిసి తిరుమల చేరుకున్నాడు.

**శ్రీవారి దివ్య దర్శనం**

బంగారు వాకిలి చెంతకు చేరి, దివ్య పాదాలతో, కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

**వివాహం**కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

అన్నమయ్య తిరుమలలో ఉన్నాడని తెలిసి అతని తల్లిదండ్రులు ఇంటికి రమ్మని బ్రతిమాలి తిరిగి తీసుకు వెళ్లారు. తిమ్మక్క, అక్కమ్మ అనే ఇద్దరు కన్యలను వివాహం చేసుకున్నాడు. తిరిగి తన భార్యలతో కలిసి శ్రీనివాసుని దర్శించినప్పుడు శ్రీవారికి రోజుకొక సంకీర్తన వినిపించాలని నిర్ణయించుకుంటాడు. అప్పటి నుంచి అన్నమయ్య శ్రీవారి మీద పుంఖానుపుంఖాలుగా కీర్తనలు రచించగా, అతని శిష్యులు వాటిని గానం చేస్తూ తాళపత్రాలకు ఎక్కించసాగారు.

**రాజాశ్రయం**

కొంతకాలం అన్నమయ్య సాళ్వ నరసింగరాయలు ఆస్థానంలో రాజును ఆశ్రయించి ఉన్నాడు. కానీ రాజాశ్రయం తనకు సరైనది కాదని తలచిన అన్నమయ్య తిరుమల చేరాడు. తన శేషజీవితాన్ని స్వామి సన్నిధిలో నిత్యారాధనలో, సంకీర్తనా దీక్షలో గడిపాడు. ఈ దశలో బహుశా ఆధ్యాత్మిక సంకీర్తనలు అధికంగా రచించాడు.

**వేంకటేశ్వరునితో ఐక్యం**

95 సంవత్సరాలు జీవించి, వేంకటేశుని సేవలో తన జీవితాన్ని చరితార్థం చేసుకున్న అన్నమయ్య ఫాల్గుణ బహుళ ద్వాదశి నాడు 1503 ఫిబ్రవరి 23 రోజున శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో స్వామిలో ఐక్యమయ్యాడు. ఆ కాలంలో రాగిరేకుల మీద రాసిన తిథుల కారణంగా అన్నమయ్య జనన, మరణ విశేషాలు లోకానికి తెలుస్తున్నాయి. నేటికీ ఏడుకొండలవాడు అన్నమయ్య వంశస్థులు పాడే సుప్రభాతంతో మేల్కొంటాడు. లాలిపాట తో నిద్రపోతాడు. భక్తి మార్గంలో పయనిస్తూ దాదాపు 32 వేల సంకీర్తనలతో శ్రీనివాసునికి స్వరాభిషేకం చేసిన అన్నమయ్య జయంతి ఉత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం ఘనంగా నిర్వహిస్తారు. ఆ మహనీయుని జన్మదినం రోజు అన్నమయ్య చూపిన భక్తి మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి. ఓం నమో వేంకటేశాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!





నవగ్రహాలలో గురు గ్రహానికి మంచి స్థానముంది. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నా గురువు అనుగ్రహం ఎంతో ముఖ్యం. గురువు అనుగ్రహం లేకుంటే మందబుద్ధిగా ఉండడం, పరీక్షల్లో తరచుగా వైఫల్యం చెందడం వంటివి జరుగుతుంటాయి. విద్యార్థులు చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు బోధనలు పాటించడం ఎంత ముఖ్యమో నవగ్రహాలలో గురువు అనుగ్రహం కూడా అంతే అవసరం. ఈ కథనంలో విద్యార్థులు గురువు అనుగ్రహం కోసం పాటించాల్సిన పరిహారాలు గురించి తెలుసుకుందాం.

**గురువారం పరిహారం!**

పిల్లల బంగారు భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పిల్లలతో తరచుగా గణపతి, సరస్వతి పూజ సూర్యనమస్కారం, హయగ్రీవ స్తోత్రాలు చేయిస్తుండాలి. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు, వారు క్రమశిక్షణతో మంచి అలవాట్లు, ఆలోచనలతో కూడిన విద్యార్జన సాధన కోసం శివ స్వరూపమైన దక్షిణామూర్తిని ఆరాధించాలి. ఇది మాత్రమే కాకుండా గురు గ్రహ అనుకూలత కోసం శాస్త్రంలో సూచించిన మరికొన్ని పరిహారాలు కూడా తెలుసుకుందాం.

**దక్షిణామూర్తి ఆరాధన**

గురు గ్రహ అనుకూలత కోసం గురువారం రోజు శివాలయంలో ప్రతిష్ఠించి ఉన్న దక్షిణామూర్తి ఎదురుగా పసుపు రంగు వస్త్రం పైన బియ్యం పిండితో తయారు చేసిన రెండు చిన్న ప్రమిదలు పెట్టి, ఒక్కో ప్రమిదలో రెండేసి వత్తులు వేసి, నేతి దీపాలు పెట్టాలి. దీపాలను కుంకుమతో అలంకరించాలి. పిదప భక్తి శ్రద్ధలతో దక్షిణామూర్తి స్తోత్రం పారాయణ చేయాలి. నానబెట్టిన పచ్చి శనగలు దండగా కూర్చి, ఆ మాలను దక్షిణామూర్తికి వేయాలి. ఇలా 9 గురువారాలు చేస్తే కోరుకున్న చోట చదువుకునే అవకాశాలతో పాటు విదేశాలలో విద్యార్జనకు ఉన్న ఆటంకాలు కూడా తొలగుతాయి.

**కొబ్బరి చిప్పలో దీపారాధన**

దత్తాత్రేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి రెండు చిప్పల్లో కొబ్బరి నూనె పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ పరిహారం కూడా 9 గురువారాలు పాటించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో తెలివితేటలు పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు.

**గోపూజ**

గురువారానికి లక్ష్మీవారమని కూడా పేరుంది. గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుయివారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా భకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని ద

**దత్త పారాయణ**

దత్తాత్రేయ స్వామి జీవిత చరిత్ర అయిన గురు చరిత్ర ప్రతి గురువారం పారాయణ చేయడం వల్ల గురుగ్రహ అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలగి పోతాయి.

**గురు క్షేత్రాల దర్శనం**


జాతకంలో గురు గ్రహం బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బృహస్పతి మహాదేవ్ మందిర్ కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసిన బృహస్పతి ఆలయం కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇవి కాకుండా ప్రముఖ దత్త క్షేత్రమైన గాణగాపూర్, కురుపురం, శిర్డీ సాయినాధుని ఆలయం కూడా ప్రసిద్ధి చెందిన గురు క్షేత్రాలు. ఈ ఆలయాలను దర్శించడం వల్ల గురు గ్రహ దోషాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయి.

**పిల్లలు మాట వినడం లేదా!**

ఒకవేళ పిల్లలు ఇలాంటి పూజలు చేయడానికి ఇష్టపడని సందర్భాలలో పిల్లల తరపున వారి తల్లిదండ్రులు ఈ పూజలు చేయడానికి శాస్త్రం అనుమతిస్తుంది. కాబట్టి పిల్లలే పూజలు చేయాలని అనుకోకుండా వారి తరఫున పెద్దలు కూడా ఈ పూజలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు.
విద్యార్థులకు చదువులో ఆటంకాలు తొలగించి వృత్తి పరమైన పురోగతి అందించే ఈ గురువారం పరిహారాలు పాటించడం వల్ల విద్యాపరమైన అభివృద్ధితో పాటు సకల శుభాలు పొందవచ్చు.

**ఓం శ్రీ గురుభ్యోనమః!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి.వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.



ప్రముఖ గాయని శ్రావణ భార్గవి తన నూతన స్వతంత్ర పాట ఫకుయామా విజయంతో పాటు వ్యక్తిగత, వృత్తిపరమైన మార్పులను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. యూట్యూబ్‌లో పదకొండు నుంచి పన్నెండు లక్షల వ్యూస్ తో దూసుకుపోతున్న ఈ పాటను మహిళలందరికీ ఒక కానుక అని అన్నారు. ఫకుయామా తన ఆలోచనలు, అభిప్రాయాలు,

## 10 ఏళ్లు ఎన్నో కష్టాలు చూశాను


విలువలకు ప్రతిరూపమని, ఈ పాట తన జీవితంలో ఒక మలుపు అని ఆమె పేర్కొన్నారు. ఫకుయామా అనేది జపాన్‌లోని ఒక నగరం పేరు అని, ఒక ప్రముఖ వ్యక్తి పేరు కూడా అని శ్రావణ భార్గవి వివరించారు.అయితే, పాట సందేశానికి అనుగుణంగా ఆమె దాన్ని కాస్త మార్పులు చేసుకున్నట్లు తెలిపారు. ఈ పాట సామాజిక కట్టుబాట్లను, సమాజంలో నెలకొన్న సమస్యలను ప్రశ్నిస్తుందే తప్ప, పురుషులను కించపరిచే ఉద్దేశ్యం లేదని ఆమె స్పష్టం చేశారు. మహిళల మధ్య పెరుగుతున్న ప్రతికూలత, ఒకరినొకరు కించపరచుకోవడం వంటి అంశాలపై ఈ పాట దృష్టి సారించిందని తెలిపారు. తన పాటపై వచ్చిన ప్రతికూల వ్యాఖ్యలలో 70-80 శాతం మహిళల నుండే వచ్చాయని, ఇది సమాజంలో మహిళలను కించపరచడం ఎంత సులభమో చూపిస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, పాట సందేశానికి అనుగుణంగా ఆమె దాన్ని కాస్త మార్పులు చేసుకున్నట్లు తెలిపారు. ఈ పాట సామాజిక కట్టుబాట్లను, సమాజంలో నెలకొన్న సమస్యలను ప్రశ్నిస్తుందే తప్ప, పురుషులను కించపరిచే ఉద్దేశ్యం లేదని ఆమె స్పష్టం చేశారు. మహిళల మధ్య పెరుగుతున్న ప్రతికూలత, ఒకరినొకరు కించపరచుకోవడం వంటి అంశాలపై ఈ పాట దృష్టి సారించిందని తెలిపారు. తన పాటపై వచ్చిన ప్రతికూల వ్యాఖ్యలలో 70-80 శాతం మహిళల నుండే వచ్చాయని, ఇది సమాజంలో మహిళలను కించపరచడం ఎంత సులభమో చూపిస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

అయితే, ప్రతికూల వ్యాఖ్యలను కూడా తనపై సమయాన్ని వెచ్చించినందుకు కృతజ్ఞతగా భావిస్తానని, అది తాను సరైన మార్గంలో ఉన్నానని సూచిస్తుందని ఆమె చెప్పారు. శ్రావణ భార్గవి తన కెరీర్‌లో వచ్చిన మార్పులను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. గతంలో తాను మరింత సాంప్రదాయబద్ధంగా కనిపించేదాన్ని అని, అయితే కాలక్రమేణా, తన గురించి తాను తెలుసుకున్న కొద్దీ మరింత ధైర్యంగా, ఆధునికంగా మారానని చెప్పారు. ఫకుయామా పాట ఈ పరిణామానికి ఒక నిర్వచనాత్మక క్షణంగా నిలిచిందని ఆమె పేర్కొన్నారు. అయితే, ప్రతికూల వ్యాఖ్యలను కూడా తనపై సమయాన్ని వెచ్చించినందుకు కృతజ్ఞతగా భావిస్తానని, అది తాను సరైన మార్గంలో ఉన్నానని సూచిస్తుందని ఆమె చెప్పారు. శ్రావణ భార్గవి తన కెరీర్‌లో వచ్చిన మార్పులను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. గతంలో తాను మరింత సాంప్రదాయబద్ధంగా కనిపించేదాన్ని అని, అయితే కాలక్రమేణా, తన గురించి తాను తెలుసుకున్న కొద్దీ మరింత కంపోజ్ చేయడం, ఉత్పత్తి చేయడం, మార్కెటింగ్ చేయడం వంటి అన్ని ప్రక్రియలలసహాయపడిందని అన్నారు. ఈ ప్రక్రియలో శశాంక్ ఆలమూరి వంటి సంగీత నిర్మాతల వకంపోజర్‌గా, అర్జేగా, యాంకర్‌గా తనలోని పలు నైపుణ్యాలను అన్వేషించడానికి సహాయపడిందని అన్నారు. ఈ ప్రక్రియలో శశాంక్ ఆలమూరి వంటి సంగీత నిర్మాతల మద్దతు తన ఆలోచనలకు విభిన్న రూపాలలో ఉపయోగించుకోవడం ద్వారా తన వృత్తిలో వైవిధ్యాన్ని కొనసాగిస్తూ, ఎటువంటి విసుగు లేకుండా ముందుకు సాగుతున్నానని శ్రావణ భార్గవి తెలిపారు.

ఒకప్పుడు తన గ్లామర్‌తో కుర్రకారును ఉర్రూతలూగించిన ఒక ప్రముఖ కథానాయిక తన కెరీర్, వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాటి గ్లామరస్ ఇమేజ్ కంటే ప్రస్తుతం తాను ఉన్న 'రియల్' లుక్ ఎంతో సంతృప్తిని ఇస్తోందని ఆమె పేర్కొంది. ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తన మనసులోని ఆవేదనను, నిజాలను నిర్మొహమాటంగా పంచుకుంది.గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల శరీర ఆకృతిపై ఉండే ఒత్తిడిని అధిగమించి, తనకంటూ ఒక కొత్త గుర్తింపు తెచ్చుకుంది ఒకప్పటి స్టార్ హీరోయిన్. తెల్ల జుట్టు, ప్రసవం తర్వాత పెరిగిన బరువును దాచుకోకుండా ప్రజల ముందుకు రావడం ద్వారా ఆమె ఎందరికో ఆదర్శంగా నిలిచింది. తన పాత గ్లామర్ రోజులను అస్సలు మిస్ కావడం లేదని ఆమె చాలా బోల్డ్‌గా వెల్లడించింది.'సెక్సీ' ట్యాగ్ తెచ్చిన ఒత్తిడివెండితెరపై ఒక వెలుగు వెలిగిన ఈ నటి, మహిళల శరీరంలో వచ్చే మార్పులపై ఎప్పుడూ బహిరంగంగా మాట్లాడుతుంటుంది. "నాటి గ్లామరస్ రోజుల్లోకి నేను తిరిగి వెళ్లాలని అనుకోవడం లేదు. ఆ ట్యాగ్‌లతో వచ్చే ఒత్తిడిని తట్టుకోవడం చాలా కష్టం. ఆ గ్లామర్ ఇమేజ్ నన్ను మానసికంగా కృంగదీసింది" అని ఆమె నిజాయితీగా అంగీకరించింది. గత పది పదిహేనేళ్లతో పోలిస్తే ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో చాలా మార్పులు వచ్చాయని పేర్కొంది.ఇప్పుడు కేవలం శరీర ఆకృతికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడం లేదని, నటన మరియు ప్రతిభకు గుర్తింపు లభిస్తోందని తెలిపింది. ప్రస్తుతం 46 ఏళ్ల వయసులో వెయిట్ ట్రైనింగ్, యోగా చేస్తూ తన జీవనశైలిని మార్చుకుంది. జనాలు తనను ఒక సాధారణ, నిజాయితీ గల మహిళగా చూస్తున్నప్పుడు చాలా గర్వంగా అనిపిస్తోందని సంతోషం వ్యక్తం చేసింది. తన సరికొత్త చిత్రం 'ఆఖరి సవాల్'లో ఒక ప్రొఫెసర్ పాత్రను పోషిస్తున్నట్లు వెల్లడించింది.అత్తగారితో సరదా రీల్‌ఈ నటి తన అత్తగారు మంజ్రి వర్దేతో కలిసి చేసే ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ సోషల్ మీడియాలో చాలా ఫేమస్. వీరిద్దరి మధ్య ఉండే కెమిస్ట్రీ చూస్తే ఎవరికైనా ముచ్చటేస్తుంది. అత్తాకోడళ్ల మధ్య ఉండే గొడవలు, డ్రామాలకు భిన్నంగా వీరి రీల్స్ చాలా సరదాగా సాగుతాయి. "మొదట్లో రీల్స్ చేయడానికి అత్తగారిని ఒప్పించాల్సి వచ్చింది. కానీ జనాలు ఆమెను ఆదరించడం చూసి ఆమె కూడా చాలా సంతోషంగా షూటింగ్‌లో పాల్గొంటోంది" అని తెలిపింది. భార్యగా, కోడలిగా తన పాత్రను నిజాయితీగా, సరదాగా నిర్వహిస్తానని పేర్కొంది. అయితే తన కుటుంబంలో తన పనులపై అత్యంత కఠినమైన విమర్శకుడు తన భర్త అక్షయ్ వర్దే అని నవ్వుతూ చెప్పింది.2014లో వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ, 2015లో కొడుకు హన్స్, 2019లో కూతురు నైరాకు జన్మనిచ్చింది. ఎలాంటి ముసుగులు లేకుండా, సహజత్వాన్ని నమ్ముకుంటూ తన ఇన్‌స్టాగ్రామ్ బయోలో "మెస్సీ మామా, మామ్ ఇన్ ప్రోగ్రెస్" అని రాసుకుని నిజమైన మహిళకు నిదర్శనంగా నిలుస్తోంది.

## 'సెక్సీ' ట్యాగ్ కుంగదీసింది..!

సమీరారెడ్డి






## సినిమా చండాలంగా ఉంది.. కుదిరితే ఆపేయ్యమని చెప్పారు.

రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన శివ చిత్రం తెలుగు సినిమా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ఈ చిత్రం నిర్మాణం వెనుక అనేక ఆసక్తికర విషయాలు, సవాళ్లని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. వర్మ బౌండెడ్ స్క్రిప్ట్‌ను ఉపయోగించకుండా, కేవలం షాట్ డివిజన్‌లతో సీక్వెన్స్‌లను వివరించి నిర్మాతలైన అక్కినేని వెంకట్, యార్లగడ్డ సురేంద్రలను ఒప్పించారు. వర్మ తన మనసులో సినిమా మొత్తం చూసుకున్నానని, టెక్నీషియన్లు గందరగోళంలో ఉన్నా తనకు స్పష్టత ఉందని చెప్పారు. సినిమా చివరి దశకు వచ్చేసరికి నిర్మాతలైన వెంకట్, సురేంద్రలకు చిత్రంపై నమ్మకం సన్నగిల్లిందని.. డబుల్ పాజిటివ్ షో చూసిన తర్వాత సురేంద్ర స్నేహితుడు సినిమా "చండాలంగా ఉంది, విడుదల ఆపేయండి" అని చెప్పారని గుర్తుచేసుకున్నారు.మరో మేనేజర్ "బాటనీ పాఠముంది పాట చండాలంగా ఉంది, సినిమా యావరేజ్" అని అన్నారని.. ఈ ప్రతికూల స్పందనల మధ్య, ఇళయరాజా కూడా డబుల్ పాజిటివ్ చూసి, "సైలెంట్ సినిమా చ నాగార్జున రామ్ గోపాల్ వర్మపై అచంచలమైన నమ్మకాన్ని పెట్టుకున్నారని తెలిపారు.సినిమా సంగీతం, సౌండ్ విషయంలో రాజీ పడకూడదని, అవసరమైతే తన రెమ్యునరేషన్ నుండి డబ్బులు కట్ చేసుకోమని నిర్మాతలైన వెంకట్, సురేంద్రలకు సూచించారు. నాగార్జున మద్దతు లేకుంటే, బహుశా శివకు ట్రాక్ మ్యూజిక్ (రికార్డ్ చేయబడిన సంగీతం) వినియోగించేవారని, అలా జరిగి ఉంటే సినిమా ఫలితం వేరేలా ఉండేదని వర్మ అభిప్రాయపడ్డారు. ఇళయరాజా అసలు సంగీతం లేకుండా శివ చిత్రం అసంపూర్ణమని వర్మ బలంగా నమ్ముతారు. శివ చిత్రానికి వినూత్నమైన సౌండ్ డిజైన్ ఒక ప్రత్యేక ఆకర్షణ. వర్మ సింధూరపువ్వు చిత్రంలోని పంచ్ సౌండ్స్ నుండి ప్రేరణ పొంది, దీపన్ ఛటర్జీని (షోలే రీ-రికార్డింగ్ మిక్సింగ్‌లో పనిచేశారు) నియమించారు. శివ కోసం కారు గొంతులో పడినప్పుడు వచ్చే శబ్దాల వంటివాటిని లైవ్‌గా రికార్డ్ చేయడం అప్పట్లో ఒక కొత్త ప్రయోగం. సినిమాకు ఇది ఒక సరికొత్త అనుభూతినిచ్చింది.

## చక్రి మంచితనమే తనను చంపేసింది



ప్రముఖ సంగీత దర్శకుడు చక్రి అకాల మరణంపై దశాబ్దాలుగా ప్రచారంలో ఉన్న పుకార్లను, నిరాధార ఆరోపణలను తోటి సంగీత దర్శకుడు రఘు కుంచె తాజాగా ఖండించారు. చక్రి అద్భుతమైన వ్యక్తిత్వం గలవారని, ఆయన మరణానికి ప్రధాన కారణాలు ఆరోగ్య సమస్యలు, జీవనశైలి అలవాట్లేనని స్పష్టం చేశారు. రఘు కుంచె మాటల్లో, చక్రి కార్యాలయం ఒక "సత్రం" లా ఉండేదని, రోజూ 30 నుంచి 50 మంది వరకు అక్కడ భోజనం చేసేవారని గుర్తు చేసుకున్నారు. ఎవరొచ్చినా సరే, వారి ఆకలి తీర్చకుండా పంపించేవారు కాదని, అటువంటి దాతృత్వం గల వ్యక్తిని తన జీవితంలో చూడలేదని ఆయన పేర్కొన్నారు. చక్రి మరణానంతరం ఆయనపై "అధికంగా మద్యం సేవించి మరణించారు" అనే నిందలు వేశారని, ఇప్పటికీ అవి ప్రచారంలో ఉన్నాయని రఘు కుంచె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఇది పూర్తిగా అవాస్తవమని, చక్రి ఆరోగ్య సమస్యలకు కారణం అతని తీవ్రమైన పని ఒత్తిడి, ఇర్రెగ్యులర్ హ్యాబిట్స్, ఆహార నియంత్రణ లేకపోవడమేనని తేల్చి చెప్పారు.



లవ్ టుడే, డ్యూడ్, డ్రాగన్ సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్నాడు కోలీవుడ్ క్రేజీ హీరో ప్రదీప్ రంగనాథన్. ఈ మూడు సినిమాలు వంద కోట్లకు పైగానే కలెక్షన్లు సాధించడం విశేషం. ఇదే కోవలో ప్రదీప్ హీరోగా నటించిన నాలుగో సినిమా లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ(ఎల్‌ఐకే). నయనతార భర్త విఘ్నేశ్ శివన్ తెరకెక్కించిన ఈ లవ్ రొమాంటిక్ డ్రామాలో కృతి శెట్టి హీరోయిన్ గా నటించింది. ఏప్రిల్ 10న థియేటర్లలో రిలీజైన ఈ చిత్రానికి డీసెంట్ టాక్ వచ్చింది. తమిళంతో పాటు తెలుగులోనూ మంచి వసూళ్లనే రాబట్టింది. అయితే ప్రదీప్ గత సినిమాలతో పోల్చుకుంటే ఈ ఎల్‌ఐకే సినిమా యావరేజ్ రిజల్ట్ తో సరిపెట్టుకుంది. ఇప్పుడీ సినిమా ఓటీటీలో సందడి చేసేందుకు రెడీ అయ్యింది. లవ్ ఇన్సూరెన్స్ కంకోలీవుడ్ క్రేజీ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన లేటెస్ట్ సినిమా లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ (ూ×ఖ). విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ డ్రామాలో టాలీవుడ్ సెన్సేషన్ కృతి శెట్టి హీరోయిన్ గా చేసింది. అలాగే ఎస్ జే సూర్య మరో కీలక పాత్రలో ఆకట్టుకున్నాడు.ఎనీ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో మే 06వ తేదీ నుంచి ప్రదీప్ రంగనాథన్ సినిమాను ఓటీటీలోకి తీసుకురానున్నట్లు అమెజాన్ ప్రైమ్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. నయనతార, ఎస్.ఎస్. లలిత్ కుమార్ సంయుక్తంగా నిర్మించిన ఎల్‌ఐకే సినిమాలో యోగి బాబు, సీమాన్, గౌరీ కిషన్, షా రా, మాళవికకోలీవుడ్ క్రేజీ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన లేటెస్ట్ సినిమా లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ (ూ×ఖ). విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ డ్రామాలో టాలీవుడ్ సెన్సేషన్ కృతి శెట్టి హీరోయిన్ గా చేసింది. అలాగే ఎస్ జే సూర్య మరో కీలక పాత్రలో ఆకట్టుకున్నాడు. తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. అనిరుధ్ రవిచందర్ స్వరాలు సమకూర్చారు. 2040 కాలంలో ఒక యాప్ ఆధారంగా ప్రేమ, బ్రేకప్స్ ఎలా ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో మే 06వ తేదీ నుంచి ప్రదీప్ రంగనాథన్ సినిమాను ఓటీటీలోకి తీసుకురానున్నట్లు అమెజాన్ ప్రైమ్ అదిఉంటాయనేది ఇందులో వినోదాత్మకగా చూపించారు దర్శకుడు విఘ్నేష్ శివన్. అయితే సినిమా కాన్సెప్ట్ బాగున్నా, దాన్ని ఎంగేజింగ్‌గా తెరకెక్కించడంలో దర్శకుడు విఫలమయ్యాడన్న విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా స్క్రీన్ ప్లే పెద్దగా ఆకట్టుకోలేదని రివ్యూలు వచ్చాయి.

## 2040లో లవ్ ఎలా ఉంటుంది?

Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangana - 509209, Publisher, Owner And Printer, Gundur Shyam ,
Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com Ph 9441946907